APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక



తండ్రి అడుగుజాడల్లో తనయుడు 2వ



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిరాటంకంగా వెలువడుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణవ్యాప్తంగా విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

- ఎడిటర్, నీలగిరివార్త.

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 29-11-2024 | సంపుటి : 15 | సంచిక : 143 | పేజీలు : 12 | వెల : 5/- | సీహెచ్ లక్ష్మి నర్సింహారావు అసోసియేట్ ఎడిటర్

# ఏడా(ది) విజయాలు!

## వార్షికోత్సవాలా? వరుస దెబ్బలా? కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమైంది?



- ఈ సంవత్సర కాలంలో అనుకున్నంత పెర్ఫార్మెన్స్ ఇవ్వగలిగిందా?
- క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పనితీరు సరిగా లేదనే వాదన వినిపిస్తున్న నేపథ్యం
- పేదల నుంచి విమర్శలు, గ్రామాల్లో ప్రజల ధర్నాలు!
- ప్రధానంగా పథకాల అమలు సరిగా లేకపోవడం!
- నిరుద్యోగుల అంచనాల్ని అందుకోలేకపోవడం!
- పౌష్టికాహార లోపాలతో విద్యార్థుల అస్వస్థతలు!
- పరిశ్రమలకు వ్యతిరేక స్వరాలు ప్రభుత్వానికి పెను సవాళ్లు!



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ప్రధానంగా పథకాల అమలు సరిగా లేకపోవడం, నిరుద్యోగుల అంచనాలను అందుకోలేకపోవడం, రైతుల ఆందోళనలు, పేదల నుంచి విమర్శలు,గ్రామాల్లో ప్రజల ధర్నాలు, పౌష్టికాహార లోపాలతో విద్యార్థుల అస్వస్థతలు, పరిశ్రమలకు వ్యతిరేక స్వరాలు ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వాని కి పెను సవాళ్లుగా మార-ంతున్నాయి.ఈ సంవత్సరకాలంలోఅనుకున్నంత పెర్ఫార్మెన్స్ ఇవ్వగలిగిందా? అంచనాలను అందుకోగలిగిందా? అన్నది పరిశీలిస్తే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పనితీరు సరిగా లేదనే వాదన వినిపిస్తోంది. ప్రధానంగా పథకాల అమలు సరిగా లేకపోవడం, నిరుద్యోగుల అంచనాలను అందుకోలేకపోవడం, రైతుల ఆందోళనలు, పేదల నుంచి విమర్శలు, గ్రామాల్లో ప్రజల ధర్నాలు, పౌష్టికాహార లోపాలతో విద్యార్థుల అస్వస్థతలు, పరిశ్రమలకు వ్యతిరేక స్వరాలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పెను సవాళ్లుగా మారుతున్నాయి. కొద్దిపాటి మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశంఇచ్చారు ఎన్నోఅంచనాలుగ్యారెంటీ హామీలు, నిరుద్యోగులకు ఆశాదీపంలా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఈ సంవత్సర కాలంలో అనుకున్నంత పెర్ఫార్మెన్స్ ఇవ్వగలిగిందా? అంచనాలను అందుకోగలిగిందా?అన్నది పరిశీలిస్తే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పనితీరు సరిగా లేదనే వాదన వినిపిస్తోంది. ప్రధానంగా పథకాల అమలు సరిగా లేకపోవడం, నిరుద్యోగుల అంచనాలను అందుకోలేకపోవడం, రైతుల ఆందోళనలు, పేదల నుంచి విమర్శలు, గ్రామాల్లో ప్రజల ధర్నాలు, పౌష్టికాహార లోపాలతో విద్యార్థుల అస్వస్థతలు, పరిశ్రమలకు వ్యతిరేక స్వరాలు ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పెనుసవాళ్లుగా మారుతున్నాయి. తాజాగా ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్, గుండంపెల్లి గ్రామాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రభుత్వం వెనక్కి తగ్గింది. కారణం ఈ పరిశ్రమ అక్కడ వద్దు అని స్థానిక రైతులు, ప్రజలు కొన్నాళ్లుగా చేస్తున్న ఆందోళనే. దీనికి ముందు లగచర్ల లోనూ ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అక్కడ ఫార్మాసిటీ ఏర్పాటు చేద్దామనుకున్న ప్రభుత్వం భూముల సర్వే కోసం అధికారులను పంపగా స్థానిక రైతులు బలంగా అడ్డుకోవడం తో పెను దుమారం రేగింది. ఐతే అది ఫార్మాసిటీ కాదనీ ఇండస్ట్రియల్ హబ్ అని ప్రభుత్వం చెబుతోంది. ఏది ఏమైనా పరిశ్రమల ఏర్పాటు విషయంలో క్షేత్ర స్థాయిలో చర్చలు సరిగా జరపకపోవడం, స్థానికులతో సరిగా మాట్లాడకపోవడం, వారిని ఒప్పించేలా ప్రయత్నాలు చెయ్యక పోవడం అనే అంశాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి షాకులిస్తున్నాయి. హైడ్రా, మూసీ విషయంలోనూ ఇదే జరిగింది. హైడ్రా కూల్చివేతల్ని మొదట్లో సమర్థించిన ప్రజలు.. తీరా పేదల ఇళ్లు కూల్చే పరిస్థితి రాగానే భగ్గుమన్నారు. దాంతో హైడ్రా అడుగులు ఆగిపోయాయి. ఇదే విధంగా మూసీ విషయంలోనూ జరుగుతోంది. మూసీ పునరుజ్జీవనం సంగతేమో గానీ.. ముందు పరీవాహక ప్రాంతంలో ఉన్న వారికి సరైన డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇచ్చే పరిస్థితి లేదు. ఆ ఇళ్లకు ఇంకా మౌలిక సదుపాయాలే సరిగా లేవు. ఇలా ఈ కూల్చివేతలు కూడా అల్లకల్లోలంగా మారాయి. పథకాల అమలు తీరుపై

మిగతా 2వ పేజీలో...

# అయ్యా సీఎం గారూ!

- పురుగుల అన్నం, కుళ్లిన కోడిగుడ్లు పాపం ఎవరిది?
- సర్కార్‌కు విద్యార్థుల జీవితాల పట్ల ఎంత నిర్లక్ష్యమో?
- తప్పంతా ప్రభుత్వ ఉద్యోగులదేనా? ప్రభుత్వానిది ఏదీ లేదా?

# టీచర్లు దొంగలు, మీ మంత్రులు సుద్దపూసలా?





**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నాలుగు మెతుకులు తినాలంటే భయం భయంగా ఉంటోంది. రెండు ముద్దలైనా తిని ఆకలికోతను చల్లార్చుకుందామంటే ప్రాణం ఉంటుందో?పోతుందో?అనే గుబులు కమ్మేస్తోంది. పాపం విద్యార్థిని విద్యార్థుల పరిస్థితి ని చెప్పాలంటే, వాళ్ల దుస్థితిని వివరించాలంటేనే ఇబ్బందిగా ఉంది. తెలంగాణ గురుకులాల్లో , సంక్షేమ హాస్టళ్లలో, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల పరిస్థితి దయనీయంగా ఉంది. మధ్యాహ్న భోజనంలో కలుషిత ఆహారమే కాలర్ ఎగరేస్తుండటంతో స్టూడెంట్స్ పరిస్థితి గాల్లో దీపంలా తయారయింది. నమ్మేందుకు సాక్ష్యాలు కావాలంటే లెక్కలతో సహా చూపించేందుకు జనం సిద్ధం. 2024 ఫిబ్రవరి నుంచి తెలంగాణలో గురుకులాల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలను మచ్చుకు కొన్ని చూద్దాం! భువనగిరి గురుకుల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 40 మంది విద్యారులకు వాంతులు, విరేచనాలు అయితే చికిత్స పొందుతూ ప్రశాంత్ అనే విద్యార్థి మరణించాడు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం గురుకుల హాస్టల్‌లో 40 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్, నిర్మల్ జిల్లా నర్సాపూర్ కేజీబీవీ గురుకుల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 20 మంది విద్యార్థులకు అస్వస్థత,నల్లగొండ జిల్లా నేరేడుచర్ల గురుకుల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ తో నలుగురు విద్యార్థులు ఆస్పత్రి పాలయ్యారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ గురుకుల హాస్టల్‌లో కల్తీ ఆహారంతో 20 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్, సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం బీబీపేట ప్రభుత్వ పా-ఠశాలలో కలుషిత ఆహారం తిని 24 మంది విద్యార్థులకు అస్వస్థత, జనగామ జిల్లా కేంద్రం పెంబర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు 8మంది విద్యార్థినులకు అస్వస్థత. మంచిర్యాల సాయి కుంట గిరిజన బాలికల హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని 12 మంది స్టూడెంట్స్ కు అస్వస్థత. వాంకిడి ప్రభుత్వ గిరిజన హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ తో 30మంది విద్యార్థినులు హాస్పిటల్ లో చేరిక. తాజాగా నారాయణ పేట్ జిల్లాలోని మాగనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని దాదాపు 20మంది విద్యార్థిని విద్యార్థులు హాస్పిటల్లో చేరిక.. చూసారుగా ఈ తిరుగులేని సాక్ష్యాధారాలు ఇవే కాదు చాలా ఉన్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కు విద్యార్థిని విద్యార్థుల జీవితాలపై ఏ స్థాయిలో నిర్లక్ష్యం ఉందో? ఏ స్థాయిలో బాధ్యతారాహిత్యం ఉందో చూపించే కొన్ని దుర్ఘటనలు మాత్రమే ఇవి. ఏముంది? విద్యార్థులకు కలుషిత ఆహారం పెట్టి, వాళ్ల ప్రాణాల మీదకు తీసుకొచ్చినందుకు ఆయా హాస్టల్ వార్డెన్స్, ఆయా ప్రిన్సిపాల్స్ , సంబంధిత టీచర్లు,

మిగతా 2వ పేజీలో...



# దూకుడే మైనస్!

- హైడ్రాకు మొదట్లో ఎంతో హైప్
- ఇప్పుడున్న వ్యతిరేకత ఏంటో?
- అంతా వ్యూహాత్మక తప్పిదం
- మెల్లగా క్రీజులో కుదురుకున్న తర్వాత సిక్సులు
- రేవంత్ హిట్టింగ్ చేసే ప్రయత్నంచేసి ఎదురుదెబ్బలు
- సరైన కసరత్తు లేక వివాదాలు.. నవ్వులపాలు?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తోంది. యువ ముఖ్యమంత్రి తాను తెలంగాణను ఎలా తీర్చిదిద్దాలనుకున్నారో? అలా తీర్చిదిద్దేందుకు ప్రయత్నించారు. కాకపోతే ఆ ప్రయత్నాలకు సరైన కసరత్తు లేకుండా పోవడం వల్ల వివాదాల పాలయ్యారు. హైడ్రాకు మొదట్లోకు వచ్చిన హైప్ ఎంత ఇప్పుడు ఉన్న వ్యతిరేకత ఏంటో? అంచనా వేస్తే వ్యూహాత్మక తప్పిదం చేసినట్లుగా స్పష్టమైపోతుంది. అలాగే మూసీ విషయంలోనూ! ప్రభుత్వం ఏ పని చేపట్టాలన్నా దాని వల్ల నష్టపోయే ప్రజలు ఉంటారు. విస్తృత ప్రయోజనాల కోసం ఆ నష్టాన్ని కొంతమంది భరించాల్సిందే! అయితే ప్రభుత్వాల పని ఆ నష్టాన్ని కూడా భర్తీ చేయడం. ఓ పని చేసే ముందు మీకు నష్టం జరగదని మీరు చేసే త్యాగంవల్ల అంతా బాగుపడతామని

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త

శుక్రవారం
29- 11- 2024

# పూలే మార్గంలో నడవాలి : విజయ్‌కుమార్

- 'మానవ హక్కులు' పుస్తకం మహాత్మ జీవితాన్ని మార్చేసింది : జియస్ఆర్‌కెఆర్
- 'పూలే'దంపతులే స్త్రీ విద్యకు మార్గదర్శకులు : లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ



**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త :** మహాత్మ జ్యోతిరావుపూలే చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ నడవాలని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు విజయ్ కుమార్ జి.యస్ ఆర్ కె ఆర్ పేర్కొన్నారు.గురువారం నాడు తాడేపల్లిలో గల లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి విజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రథమ సామాజిక తత్వవేత్త,ఉద్యమకారుడు, సంఘసంస్కర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరం ముందుకు పోవాలని అన్నారు.దేశానికి ఆయన చేసే ఎంతో గొప్పదన్నారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యనందించేందుకు అతడు ఎంతో కృషి చేశారన్నారు.అంతేకాకుండా జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు.1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి,దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ స్పీకర్స్ ఆఫ్ ట్రూత్)అనే సంస్థ ను కూడా ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.అలాగే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఈ సంస్థ పనిచేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.సామాజిక సంస్కరణ ఉద్యమంలో మహాత్మా జ్యోతిరావు పూలే భారత దేశంలోనే మొట్టమొదటి వ్యక్తిగా పరిగణించబడ్డారన్నారు.ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే భారతదేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,పూలే దంపతులు భారతదేశంలో బలహీన వర్గాల విద్యకు,స్త్రీ విద్యకు మార్గదర్శకులయ్యారంటూ ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమానికి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి " శీలం రాజు" ,అధికార ప్రతినిధులు బందెల దయానందం,నూతలపాటి క్రిష్టోఫర్,దమ్ము వెంకటేశ్వర్లు,ఇస్తర్ల శంకరయ్య,గోలి పద్మజ,తేళ్ల.ఎబ్బీరాణి,జనావత్ ఠాగూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి అడుగుజాడల్లో తనయుడు

చదువుకునే పాఠశాల వయస్సులోనే సహచర నిరుపేద ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్య సామగ్రిని, వస్త్రాలను, అవసరమైన సహాయ-సహకారాలు అందించి చిన్నతనంలోనే నిస్వార్ధన్నీ చాటుకున్నారు. చదువుతో తమ తలారాతను మార్చుకోగలమని, ఉన్నత లక్ష్యానికి చేరుకోగలమని తద్వారా ప్రజలకు మరెంతో సేవ చేయగలమన్న తల్లిదండ్రులు సుగుణాకర్ రావు, అంజలి దేవిల మాటలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఏకాగ్రతతో ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడి వృత్తి పరంగా చేస్తున్న వైద్య సేవలతో తృప్తి చెందక గత రెండు దశాబ్దాలకు పై గులాబీ ఆత్మీయ అనుబంధంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ల ఆశీసులు అలాగే వారి పట్ల అభిమానంతో ప్రజాసేవ అనే లక్ష్య సాధనలో సాగుతున్న యువ నాయకులు సుంకిసాని రాజ సుమన్ రావు పై నీలగిరి వార్త అనిల్ భగత్ అందిస్తున్న ప్రత్యేక కథనం..



## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో సుంకిసాని రాజ సుమన్ రావు..



**నీలగిరి వార్త ఆదిలాబాద్:** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలో నేను సైతం అంటున్న తెలంగాణ రాష్ట్ర ఫిజియోథెరపిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు. జీ.హెచ్.ఎం.సి వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుంకిసాని రాజ సుమన్ రావు చాపకింద నీరులా ఆదిలాబాద్ జిల్లాలో తన పట్టు పెంచుకుంటున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లె గ్రామానికి చెందిన (స్వర్గీయ) సుగుణాకర్ రావు, అంజలీ దేవిల ఏకైక కుమారుడు సుమన్. గత రెండు దశాబ్దాలుగా ఫిజియోథెరపిస్ట్ గా యశోద ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ అదే తరహాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ సారధ్యంలో పార్టీకి సేవలు చేస్తూ గొల్లపల్లి మండలం పిఎసిఎస్ చైర్మన్ గా, జగిత్యాల జిల్లా పిఎసిఎస్ చైర్మన్స్ ఫోరం అధ్యక్షుడిగా రైతన్నలకు సేవలు అందిస్తూ బాసటగా నిలిచారు రాజ సుమన్. సుమన్ తండ్రి స్వర్గీయ సుగుణాకర్ రావు మాజీ ఎంపీటీసీ, సింగిల్ విండో చైర్మన్ గా సుమారు రెండు దశాబ్దాలకు పైగా సేవలు అందించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన సుగుణాకర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న కాంట్రాక్టర్ గా ఆర్థికంగా ఎదగడం, వేలమ సామాజికవర్గం కావడంతో ఉమ్మడి జిల్లాలో ఉన్న వారి బంధువులు, మిత్రులు, పరిచయస్థులు సుమన్ కోసం పని చేయడం జరుగుతుంది. స్వతహాగా సుమన్ అలాగే తన అభిమానులు హైదరాబాద్ ఎల్. బి నగర్ తోపాటుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించడం చూస్తే ఆశ్చర్యపోవలసిందే. రక్తదానం, అన్నదానం, విద్యార్థులకు బాసటగా నిలవడం, వృద్ధులకు చేయూతనివడం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, కుట్టు మిషన్లు ను అందించడం, నిరుపేదలకు వివాహం, అనాథ మృతదేహాలకు అంచక్రియలు, నిరుపేదలకు యాచకులకు దుప్పట్లు, వస్త్రాలను అందించడం, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు అండగా నిలవడం చేయడం చూడవచ్చు. సామాజిక స్పృహతో ప్రస్థానం మొదలుపెట్టిన రాజ సుమన్ ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగి ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో నిత్యం బస చేస్తూ పలువురిని కలుస్తూ యువగళంగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.



# రామగుండానికి ఎయిర్‌పోర్టు ఇవ్వండి!

- కేంద్రమంత్రికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విజ్ఞప్తి
- ఎయిర్‌పోర్టుతో మరింత అభివృద్ధి సాధ్యమని అభిప్రాయం
- యువతకు కూడా ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త ::** రామగుండంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలని కేంద్ర సివిల్ ఏవియేషన్ మినిస్టర్ రామ్మోహన్ నాయుడును పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కోరారు. గురువారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి విన్నవించారు. రామగుండం ప్రాంతం లో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు ద్వారా ఈ పారిశ్రామిక ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రామగుండం ఏరియాలో కొత్తగా ఇండస్ట్రీస్ రావడానికి అవకాశం ఉంది త ద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే రామగుండం లో ఎన్టీపీసీ, బసంత్ నగర్, కేశోరం సిమెంట్ ఫ్యాక్టరీ,ఆర్ ఎఫ్ సి ఎల్, గోదావరిఖనిలో సింగరేణి కోల్ మైన్స్ తొంపాటు అనేక సహజ, మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని సూచించారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటు తో వీటికి సంబంధించిన కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు విస్తారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. రామగుండంలో ఉత్తర దక్షిణ రాష్ట్రాలకు చెందిన వేలాదిమంది ప్రజలు స్థిరపడ్డారు.. వ్యాపారం వాణిజ్యం ఉన్నత చదువుల కోసం మెరుగైన రవాణా వ్యవస్థను కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

# దూకుడే మైనస్!

మొదటిపేజీ తరువాయి..

ఒప్పించాలి. మూసీ విషయంలో కానీ హైడ్రా విషయంలో కానీ అలా చేసే ప్రయత్నం చేయకుండా దూకుడుగా వెళ్లడం వల్ల ఎక్కువ నష్టం జరిగింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏడాది పాలన నుంచి రివ్యూ చేసుకుంటే ఆయనకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉంది. ప్రారంభించిన వైనం బాగానే ఉంది కానీ వెంటనే డిఫెన్స్ లోకి వెళ్లాల్సి వచ్చింది. మెల్లగా క్రీజులో కుదురుకున్న తర్వాత సిక్సులు కొట్టవచ్చు. పదవిలోకి వచ్చిన తర్వాత చేయాల్సిన పని అది.కానీ రేవంత్ హిట్టింగ్ చేసే ప్రయత్నం చేసి ఎదురుదెబ్బలు తిన్నారు. ఓ వైపు ప్రభుత్వంపై పదే పదే వ్యతిరేక ప్రచారం చేసి ఏదో జరిగిపోతుందన్న అభిప్రాయం కల్పించడానికి విపక్షాలు చాలా ప్రయత్నిస్తున్నాయి. ఈ సమయంలో రేవంత్ దూకుడు తగ్గిస్తారా లేదా అన్నది కాదు అన్ని పరిస్థితుల్ని సమర్థంగా డీల్ చేసేలా వ్యవస్థల్ని అప్రమత్తంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉంది.

# అయ్యో సీఎం గారూ!



మొదటిపేజీ తరువాయి..

వంట మనుషులను సస్పెండ్ చేస్తే సరిపోతుంది. దెబ్బకు అంతా సెట్ అవుతారు అనేది కనుక మీ స్టేట్ మెంట్ అయితే మీకు కూడా నేడు విద్యార్థిని విద్యార్థులుగా రేపటి భావిభారత పౌరులు పట్ల నిర్లక్ష్యం అత్యంత బాధ్యతారాహిత్యం ఉన్నట్లే! ఇన్ని వరుస ఘటనలు జరుగుతున్నాయంటే తప్పులు టీచర్లు,వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ మాత్రమే చేస్తున్నారా? తప్పు అసలు ప్రభుత్వానిది లేదా అని ఒక్క సెకను ఐనా ఆలోచిస్తే అసలు నిజం అర్థమవుతుంది. నారాయణ పేట జిల్లా మాగనూర్ ఫుడ్ పాయిజన్ దుర్ఘటనను లోతుగా స్టడీ చేస్తే తప్పుఎక్కడుంది? నేరం ఎవరు చేసారనేదిక్లియర్ కట్ గా తెలుస్తుంది మాగనూర్ ఫుడ్ పాయిజన్ ఘటన కు కారణం మధ్యాహ్న భోజన పథకంలో కలుషిత ఆహారం విద్యార్థులకు పెట్టడం పురుగులు పట్టిన అన్నాన్ని, కుళ్లిపోయిన కోడి గుడ్లను విద్యార్థులు తినటం. ఇందుకు బాధ్యులను చేస్తూ సీఎం రేవంత్ సర్కార్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ మురళీధర్ రెడ్డి, బయోసైన్స్ టీచర్ బాబురెడ్డిని సస్పెండ్ చేసింది. రెండవరోజు కూడా ఇదే రిపీట్ కావటంతో డీఈఓ అబ్దుల్ ఘనీని కూడా సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంది.

కానీ పైరవీలు చేయడంలో దిట్ట,అవినీతి అనకొండ అనే బ్రాండ్ ఉన్న అబ్దుల్ ఘనీకి మాత్రం రెండు రోజుల వ్యవధిలోనే పోస్టింగ్ ఇచ్చింది సర్కార్. లాబీయింగ్ చేసుకోవటం చేతకాని హెడ్ మాస్టర్ మురళీధర్ రెడ్డి, బయోసైన్స్ టీచర్ బాబురెడ్డి పై మాత్రం సస్పెన్షన్ లోనే ఉంచింది. ఇదేం న్యాయం, ఇదేం సవతి ప్రేమ అంటూ సాక్షాత్తూ ప్రభుత్వ టీచర్లే రోడ్డెక్కి గర్జిస్తున్నారు. రేవంత్ సర్కార్ ను నిలదీస్తున్నారు. తప్పంతా ప్రభుత్వ ఉద్యోగులదేనా, ప్రభుత్వానిది ఏది లేదా? ఉంది ఎందుకు లేదు. అమాయక విద్యార్థిని విద్యార్థులకు ఈ నరకయాతన ఇచ్చిన పాపంలో తెలంగాణ ప్రభుత్వానికే అతి పెద్ద వాటా ఉంది. కలుషిత ఆహారం సరఫరా చేసింది, చేయించింది ఎవరు? పురుగులు పట్టిన బియ్యం, కుళ్లిపోయిన కోడిగుడ్లు గురుకులాలకు, హాస్టల్స్‌కు సప్లై చేస్తోంది ఎవరు? సర్కార్ కాదు ఏజెన్సీలు అంటారా? అయితే ఈ ఏజెన్సీలకు బిల్లులు చెల్లించకుండా పెండింగ్‌లో పెడుతుంది ఎవరు? పోనీ కుకింగ్ అండ్ సప్లై ఏజెన్సీలే తప్పు చేసాయి అనుకుంటే ఎవడు నిలదీస్తాడు, ఎవడు వచ్చి చూస్తాడు అనే గర్వం వారిలో పెరిగిన పాపానికి ప్రభుత్వానిది బాధ్యత కాదా? ఒక ఏడాది వ్యవధిలో ఇన్ని ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతుంటే పిల్లలు పిట్టల్లా రాలిపోతోంటే తెలంగాణ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోతే ఎలా? బాధ్యులు ఎవరైనా సరే సస్పెన్షన్ వేటు తప్పదు.అంటూ కేవలం ప్రభుత్వ ఉద్యోగులపైనే చర్యలు తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి విద్యాశాఖమంత్రి ఎందుకు కనిపించలేదు.

ఎందుకు వరుస కలుషిత ఆహార ఘటనలకు బాధ్యులను చేస్తూ మంత్రులను ఎందుకు సస్పెండ్ చేయటంలేదు. ఎందుకంటే ఇది రాజకీయం అని అనుకోవాలా? సీఎం రేవంత్ రెడ్డి గారూ! పిల్లలు సార్ వాళ్లు ఇంకా చెప్పాలంటే వాళ్లు నిరుపేద విద్యార్థులు సార్ ప్రభుత్వం పోషకాహారం అందిస్తుందనే నమ్మకంతో పొట్ట చేత పట్టుకుని, బండెడు పుస్తకాలు మోస్తూ స్కూల్స్, హాస్టల్స్ కు వచ్చిన వాళ్లు సార్. దయచేసి వాళ్లకు పౌష్టికాహారం పెట్టండి. రుచికరమైన భోజనం వాళ్లకు అందేలా పటిష్ఠ ఏర్పాట్లు చేయండి. ఇద్దరు ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోకుండా విద్యాశాఖమంత్రి తో పాటు మరొకమంత్రికి బాధ్యతలు అప్పగించి లోపాలను సరి చేసుకుంటూ బంగారు భవిష్యత్తును విద్యార్థిని విద్యార్థులకు కానుకగా ఇవ్వండి. తప్పకుండా ఇస్తారని ఆశిస్తున్న విద్యార్థినీ విద్యార్థుల వదనాల్లో ఆవేదన గమనించండి!

# ఏడా(ది) విజయాలు!

మొదటిపేజీ తరువాయి..

కూడా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది. ఉచిత బస్సు ప్రయాణంలో బస్సుల సంఖ్య సరిపోవట్లేదు,200 యూనిట్ల ఉచిత విద్యుత్ విషయంలో చాలా మందితమకు ఇవ్వట్లేదన్నున్నారు రూ.500 గ్యాస్ కూడా అంతే, తమకు సబ్సిడీ రావట్లేదని చాలా మంది చెబుతున్నారు. తాజాగా కల్యాణ లక్ష్మికి ఇస్తామన్న తులం బంగారం ఏది? అని మహిళలు ప్రశ్నిస్తున్నారు? ఇంకా వారికి ఇసామన్న నెలకు రూ.2500 ఇవ్వనే లేదు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు ఇంకా ఇవ్వలేదు. రైతు రుణమాఫీ సరిగా జరగలేదు.రైతుభరోసా ఇంకారాలేదు సంవత్సరం ఐపోవడంతో రైతులు ఆగ్రహంతో ఉన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారంలో లోపాలు,ఓ విద్యార్థి ప్రాణమే పోయింది.ఇలా సమస్యలు ఎన్నోసమస్యలుకాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరాడకుండా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షాలు కొంతవరకూ ప్రజా సమస్యల్ని లేవనెత్తుతున్నా ఇంకా పూర్తి స్థాయిలో గళమెత్తలేకపోతున్నాయి అనే విమర్శలున్నాయి. ఐదేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి కదా అనే ఉద్దేశంతో బీఆర్ఎస్, బీజేపీ ప్రస్తుతం సైలెంట్‌గా ఉంటున్నాయి. బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతున్నారే తప్ప కేసీఆర్ రంగంలోకి దిగట్లేదు. బీజేపీ అయితే పార్టీ రాష్ట్ర అధ్యక్షుణ్ని ఇంకా డిసైడ్ చేసుకోలేదు. కానీ మహారాష్ట్రలో విజయం తర్వాత నెక్స్ట్ తెలంగాణా అని లెక్కలు వేసేసుకుంటోంది. ఎవరి లెక్కల్లో వారు ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్యసంవత్సరం పూర్తి చేసుకోబోతున్న కాంగ్రెస్ ప్రజాభిమానాన్ని తిరిగి పొందేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేస్తుంది అనే దాన్ని బట్టీ ఆ పార్టీ భవిష్యత్తు ఆధారపడి ఉండేలా కనిపిస్తోందని రాజకీయపరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

Printec, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL01957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక  మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు  శుక్రవారం 29 -11-2024  03




# బహుజనోద్ధరకులు జ్యోతిరావు గోవిందరావు పూలే





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 నవంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ సిపి పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైయస్ఆర్ సిపి శ్రేణులు. ఈసందర్భంగా వైయస్ఆర్ సిపి వీరశైవ లింగయాత్ విభాగ రాష్ట్ర అధ్యక్షులు వై రుద్ర గౌడ్,పట్టణం అధికార ప్రతినిధి సునీల్ కుమార్,కౌన్సిలర్ నాగేష్ప మాట్లాడుతూ జ్యోతిబా పూలే మహాత్మా పూలే అని కూడా పిలుస్తారు. అయన భారతదేశంలో మహిళలు అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన సంఘ సంస్కర్త మరియు విద్యావేత్త ఆయన ఏప్రిల్ 11, 1827న మహారాష్ట్రలోని పూణేలో జన్మించారు. పూలే నవంబర్ 28.1890న పూణేలో మరణించారు.ఆయన స్మరించుకునే ఈరోజు ఆయన వర్ధంతి జరుపుకుంటారు. పూలే కుల వ్యవస్థను తీవ్రంగా విమర్శించేవారు. కుల వ్యవస్థ అన్యాయం మరియు వివక్షతో కూడుకున్నదని ఆయన నమ్మారు.

# ఆదివాసి చెంచు గిరిజన కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 28.

కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై. ఆశీర్వాదం గురువారం చెంచు గిరిజన గూడెంలోను సందర్శించడం, చెంచు గిరిజనులతో మాట్లాడటం జరిగింది అని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలంలోని బలిజపల్లి, ఎర్ర గురవ, చిన్నారుట్ల, చెంచు గిరిజన గ్రామాలలో త్రాగు నీ టి సమస్య, విద్యుత్ సమస్య, చదువుకున్న విద్యార్థి యువకులకు ఉపాధి లేక, చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకుని సంసార జీవనం సాగిస్తున్నారు, అయితే వీరికి రేషన్ కార్డులు లేక అనేక ఇబ్బందులుపడుతున్నారు. దోర్నాల 15 కిలోమీటర్ల దూరంలో చింతల గిరిజన గ్రామంఉన్నది. చింతల గిరిజన గ్రామానికి తుమ్మల బైలు గిరిజన గ్రామానికి 16 కిలోమీటర్ దూరం ఐ టి డి ఏ ఆఫీస్ ఉన్నది. రెండు విద్యుత్తు ట్రాన్స్ఫర్ పక్కనే ఉన్నాయని, కానీ మా గూడెంనకు కరెంటు నోస్కోలేకపోయామని, ఎన్నో సంవత్సరం నుండి అడవి మృగాల మధ్యలో భయముతో బ్రతుకుతున్నామని, రాత్రి వేళలో చిరుతపులులు,పులులు, ఎప్పుడు దాడి చేసి మమ్ములను చంపుతాయని, బిక్కు బిక్కుమంటూ భయం తో బ్రతుకుతున్నామని చెంచులు వాపోయారని ఆశీర్వాదం ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.చదువుకున్న గిరిజన పిల్ల లు 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 30 మంది పిల్లలు నిరుద్యోగులుగా ఉన్నారని,వీరికి ఉద్యోగము ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.35 మందికి పైగా పెళ్లి చేసుకొని ఉన్నారు.వీరికి రేషన్ కార్డు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గిరిజనులు వాపోయారని ఆశీర్వాదం తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి వెంటనే కొత్త రేషన్ కార్డు ఇప్పించాలని,చదువుకున్న గిరిజన పిల్లలకుఉద్యోగ అవకాశాలు ఇప్పించాలని,ప్రకాశం జిల్లా కలెక్టర్ కు, శ్రీశైలం ఐ టి డి ఏ.పి ఓ కు,రాష్ట్ర ప్రభుత్వాన్ని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు దాసరి వెంకటేశం,కుడుముల వెంకటేశం, నిమ్మల జాన్, పోతన్న,గురవయ్య, చెంచు గిరిజన మహిళలు అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

# రైతులకు రబి నుండి ఉచిత ఇన్సూరెన్స్, కా కుండ, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – వ్యవసాయ శాఖ

రభీ-2024-25 పంటల భీమా – ప్రకాశం జిల్లా

| క్ర.సం | పంట | రైతు వాటా (%) | ఎకరానికి రైతు చెల్లించవలసిన ప్రీమియం | భీమా మొత్తం (ఎకరానికి) | భీమా కంపెనీ | ఆఖరి తేదీ | పథకం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | శనగలు | 1.15% | 368.00 | 32000 | ICICI LOMBARD GENERAL INSURANCE CO. LTD. | 15.12.2024 | ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన |
| 2 | మినుములు | 0.50% | 103.00 | 20500 | | 15.12.2024 | |
| 3 | మొక్కజొన్న | 0.30% | 105.00 | 35000 | | 15.12.2024 | |
| 4 | [illegible] | 0.40% | 215.00 | 43000 | | 31.12.2024 | |

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 28.

రైతులు రబి నుండి ఉచిత ఇన్సూరెన్స్ కాకుండా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద క్రాప్ ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులు ముందే కట్టుకొనే విధంగా పంట నమోదు ప్రక్రియ, మరియు పంటల భీమా ఉండబోతుందని కావున ఏ పంటకి ఎంత ఇన్సూరెన్స్ క్రైమ్ అవుతుందో. దానిని బట్టి రైతులు ముందే ఆ పంటకు తగిన ప్రీమియం కట్టుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గురువారం. పొలములో వేసిన పంటకు మా త్రమే ప్రీమియం కట్టుకోండి, మళ్లీ రేపు పంట నమోదులో ఒక పంట ఉండి, మీరు కట్టుకున్న ప్రీమియం ఇంకొక్క పంటకి ఉంటే, ఇన్సూరెన్స్ క్రైమ్ కాదు, కావున రైతులు గమనించగలరు. పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు బుక్కు, తీసుకొని మీసేవ నందు ప్రీమియం కట్టుకోవాలని తెలిపారు. పంటలు వేసిన ప్రతి ఒక్క రైతు ఇన్సూరెన్స్ క్రైమ్,ప్రీమియం కట్టుకోవాలని మండల వ్యవసాయ అధికారి జవహర్ లాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వైసీపీకి షాక్.. షాక్..షాక్

- టీడీపీలోకి పార్లపల్లి వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డిలు చేరిక
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 నవంబర్)

ఎమ్మిగనూరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అయన సోదరుడు గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డిలతో పాటు వారి అనుచరులు దాదాపు 500 మందికిపైగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేతులు ఎత్తేసిందన్నారు. దీంతో ప్రజలు వైసిపికి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందన్నారు. గ్రామాల అభివృద్ధి, సాగునీరు తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీలో చేరిన వారు అందరూ కలిసిమెలిసి పార్టీలో పని చేయాలని సూచించారు. పార్లపల్లి, గువ్వల దొడ్డి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం జెండా ఎగురవేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి



ఎమ్మిగనూరు నీలగిరి వార్త (28 నవంబర్)



మహనీయులు పూలే అంబేద్కర్ చిత్రపటాలకు ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు సెంట్రల్ యూనివర్సిటీ పూలే అంబేద్కర్ ఆశ్రమం నిర్వాహకులు ప్రతిభ భారతి మల్లెల గ్రూప్ అధినేత డా" మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్ సామాజిక సేవలు బిసి రామచంద్ర కృష్ణయ్య పూలే అంబేద్కర్ ఆశ్రమం సభ్యులు యు రాము కమళ్ గణేష్ పౌర హక్కుల సంఘం టీచర్ మాదన్న జిల్లా ఉ పాధ్యక్షులు రామ శేషయ్య ఎ పి ఈరన్న మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ రామచంద్ర సామాజిక సేవకుడు తనకు శాలువు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు తాను చేసిన ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు మహనీయుల సిద్ధాంతాలను బహుజనులు చైతన్య పరుస్తూ నేటికీ ఎంతోమందికి ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు . ప్రొఫెసర్ ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ భారతదేశంలోని బహుజనులకు బానిసత్వం అంటరానితనం అస్పృశ్యత నుంచి విముక్తి కలిగించారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి రాజకీయ చైతన్యం వైపు అడుగులు వేస్తూ బహుజనులు రాజ్యాధికారం వైపు ఆలోచన మార్చుకోవాలని డబ్బుంటేనే రాజకీయాలు చేయగలుగుతామని అనుకోవడం ఇది తప్పే అని సామాజిక సేవ వలన తమ బహుజన మనసులు గెలుచుకొని రాజకీయాలు చేసి చట్టసభల్లోకి వెళ్లాలని అప్పుడే బడుగు బలహీన వర్గాలకు న్యాయం విద్య వైద్యం ఉపాధి దొరుకు తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కదిరికోట ఆదేన్న బహుజన వ్యాసకర్త ఏ భాస్కర్ ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు జే పెద్ద ఎల్లప్ప బిసి రామచంద్ర ఉద్యమాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ కమిటీ సభ్యులు నరసన్న ప్రసాద్ నాగరాజు మహానంది మనోహర్ సల్మాన్ దానియేలు రాజేష్ ఏసురాజు తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాడు పోస్ట్మాన్‌గా, నేడు లైన్ మెన్‌గా, సామాజిక సేవలో తరిస్తున్న పొట్టదుర్తి. బుజ్జయ్య



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 28.




నాడు పోస్ట్ మ్యాన్ గా,నేడు లైన్ మే న్ గా, సామాజిక సేవలో తరిస్తున్న పొట్ట దుర్తి. బుజ్జయ్య. ఒక కళాకారుడు, కళామతల్లి ముద్దుబిడ్డ,ప్రతి ఒక్కరి లో సామాజిక%శీ% గా చైతన్యం తీసుకురావాలన్నదే బుజ్జయ్య అభిమ త %శీ%. అని దేవలూటి. శంకర్ తెలిపారు. చిన్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ ఏజెం టూ గా, జపాన్ కంపెనీ ఉద్యోగిగా, పోస్ట్ మేన్,తన జీవితాన్ని ప్రారంభించింది అన్నారు.నేడు లైన్ మెన్, సామాజిక సేవకుడిగా పొట్లదుర్తి. బుజ్జయ్య జీవితాన్ని కొనసాగించారని శంకర్ తెలిపారు. బడి పిలుస్తుంది, పొలం పిలుస్తుంది, బేటీ – బచావో, భేటీ బడావో, వే ట్టి చాకిరి నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ఆత్మహత్యలు నివారణ, పేదరిక నిర్మూలన, సాంఘిక అసమానతలు నిర్మూలన, ప్రకృతిలోని పరిసరాల పరిరక్షణ, మానవ జన్మల సంరక్షణ,ు మానవ సంబంధాల పరిరక్షణ,కోసంపనిచేస్తున్నాడు.అలాగే విద్య,వైద్య, ఉపాధి, న్యాయం అనే నాలుగు అంశాల మీద రోజుకు8ం6 గంటలు విపరీతంగా పని చేస్తున్నాడు. ఇప్పటివరకు 9 రాష్ట్రాలు/25 జిల్లాలలో 1400 వేదికల పైబడి తన సాహిత్యాన్ని అందరికీ పంచిపెట్టడం జరిగిందని. అంతేకాకుండా తాను225పాటలు,45 కవితలు, 5సినిమా కథలు,4 హరికథలు, బుర్రకథలు,2 సీమాంధ్ర యుద్ధ సీను పద్యాలు, 1,అంతర్జాతీయ స్థాయిలో ర మాణ పత్రము రాసీ మాట ఆటపాటలతో జనాలలో చైతన్యం తీసుకురావడం జరిగింది అని దేవలూటి. శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తిపరంగా ఆయన ఎలక్ట్రికల్, డిపార్ట్మెంట్ లైన్ మెన్ లో ఉన్న, ప్రకృతి వరముగా సామాజికముగా సంగీత, సాహిత్య, సంస్కృతిక, సృజనాత్మకత లాంటి కార్యక్రమాలలో సమయము దొరికినప్పుడల్లా పాల్గొంటారు. మంచి కార్యక్రమాలు చేస్తుంటారు. పదిమందికి ఏదో ఒకటి చేయాలనే తపనతో సామాజికముగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న జానపద సాహిత్య కళాకారుడు, బుజ్జయ్య, యువతలో చైతన్యం, సేవాభావం, మంచి చేయాలనే తపనాలను రేకెత్తిస్తున్నాడు. పదిమందికి సహాయ అధికారిగా ఉంటారు. తను పుట్టిన రజక సామాజిక వర్గంలో కూడా గత4 సంవత్సరాల నుండి విపరీతమైనటువంటి చైతన్యం తీసుకొస్తున్నాడు శంకర్ వివరించారు.సమాజంలో తాను చూస్తున్నటువంటి,సంఘటనలు,సమస్యలు అయిననుఒక మంచి రచయితగా,కవిగా, కళాకారుడుగా, క్రీడాకారుడుగా,%ు% తయారుచేశాయనటంలో ఎలాంటి దేవలూటి.శంకర్బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నేడు మెదక్ జిల్లా కేంద్రం హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగే బిఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్

**మెదక్ పట్టణ కన్వీనర్,5 వ వార్డు కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 28:



మెదక్ పట్టణంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ దివాస్ కార్యక్రమాన్ని మెదక్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్ష చేపడతారని ఆయన అన్నారు.అలాగే దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అన్వార్యమని అప్పటి ప్రభుత్వాలు కేసిఆర్ నిరాహార దీక్షను చూసి నివ్వరపోయి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధింప చేసిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష పురస్కరించుకొని నేడు జరగబోయే దీక్ష దివాస్ కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు అందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన తెలిపారు.

# నేటి దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్.**

రాజేంద్రనగర్ ,నవంబర్ 28,(నీలగిరి వార్త )



నేటి దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు చిన్నగండు రాజేందర్ అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ పురపాలక లో గురువారం రాజేందర్ మాట్లాడుతూ 29/11/2024 రోజున ఉదయం 10 గంటలకు రంగారెడ్డి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం శంషాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అధ్యక్షతన,ఇంచార్జ్ మహమూద్ అలీ ,మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, గౌరవ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, మాజీ ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీలు,రాజేంద్రనగర్ నియోజక వర్గ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి , ఇతర ముఖ్య నేతలు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష పూనుకున్న రోజు సందర్భంగా దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.కావున ఈ కార్యక్రమానికి రాజేంద్ర నగర్ నియోజకవర్గ పార్టీ ముఖ్యనాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అదే విధంగా రాజేంద్ర నగర్ నియోజక వర్గం పరిధిలో గల అన్ని మండల మున్సిపాలిటీ కార్పొరేషన్ కేంద్రాలలో బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి జిల్లా బి అర్ ఎస్ కార్యాలయంలో జరుగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# హక్కుల సాధన కోసం మున్సిపల్ కార్మికులు ఏకం కావాలి

**ఏ ఐ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు**



రాజేంద్రనగర్,నవంబర్ 29,(నీలగిరి వార్త)

మున్సిపల్ కార్మికుల సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం లో గురువారం నాడు శంషాబాద్ వోక్ హోటల్లో జరిగిన మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి చంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం అధ్యక్షుడు రవిచందర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనుగంటి పర్వతాలు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామెడి శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ జైపాల్ రెడ్డి సత్యనారాయణ ఎస్ మల్లేష్ టి నరసింహారెడ్డి హరి సింగ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 28న శంషాబాద్ లో జరుగుతున్నందున జిల్లా వ్యాపితంగా మున్సిపల్ కార్మికులను ఏకం చేయడానికి జిల్లా నాయకత్వం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద ఆందోళన పోరాటాలు ఉద్యమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఏఐటీయూసీ విస్తరించడానికి అభివృద్ధి కావడానికి మంచి నాయకత్వం ఉన్నదని మీ పోరాటాలు మరింత పెరగాలని ఆయన సూచించారు.డిసెంబర్ 28న జరిగే మున్సిపల్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సమావేశం తీర్మానం చేసినట్లు జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

**లేప్రసి వ్యాధి పై అవగాహన కలిగివుండాలి**

**జిల్లా వైద్యాధికారి డాక్టర్ వేంకటేశ్వర రావు**



రాజేంద్రనగర్,నవంబర్ 29,(నీలగిరి వార్త)

కుష్టి వ్యాధి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సరూర్ నగర్ నందు, జాతీయ కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమం, ఎల్ సి డి సి కార్యక్రమం పై జిల్లాలోని జిల్లా స్థాయి అధికారులు, వైద్యాధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించడంజరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆరోగ్య అధికారి డా. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం డిసెంబర్ నెల 2 వ తేది నుండి 15 వ తేదీ వరకు జరుగుతుంది అని, ఈ రోజులలో ఆశ కార్యకర్తలు ఉదయం ప్రతీ ఒక్కరి ఇంటికి వెళ్లి అందరిని లేప్రోసి వ్యాధి లక్షణాలకోసం పరీక్షలు చేస్తారని చెప్పారు. అనుమానం ఉన్నవారిని దగ్గర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిస్తారని చెప్పారు.జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి, డా. పాపా రావు గారు మాట్లాడుతూ, వ్యాధి వ్యాప్తి చెందే విధానం, లక్షణాలు, చికిత్స గురించి పూర్తి స్థాయిలో అవగాహన కలిపించారు.జిల్లా పారా మెడికల్ అధికారి శ్రీమతి సులోచన గారు, కుష్ఠ వ్యాధి గుర్తింపు ఉద్యమంలో ప్రతీ రోజు, సర్వే చేసే విధానం, రిపోర్టు తయారు చేసే పద్ధతి వివరించారు.ఈ కార్యక్రమం లో జిల్లాలోని వివిధ ప్రోగ్రాం అధికారులు, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, వైద్యాధికారులు లేప్రోసి సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బంది, పాల్గొన్నారు.

# రైతులతో కలెక్టర్ ఘనంగా రైతు పండగ ప్రారంభించారు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 28:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా,ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో,కలెక్టర్ రాహుల్ రాజ్ చేత లాంఛనంగా ప్రారంభించబడింది.ఘనంగా రైతు పండగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధి ధ్యేయంగా చేపట్టిన పథకాలపై అవగాహన కల్పించేందుకు, మరియు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చేందుకు రైతు పండగ పేరిట మూడు రోజుల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుంది ప్రజా పాలన విజయోత్సవాల లో భాగంగా,ఈ రైతు పండగ స్థానిక సమీకృత కలెక్టరేట్ ఆవరణలో,గౌరవ కలెక్టర్ రాహుల్ రాజ్ చేత లాంఛనంగా ప్రారంభించ బడింది.ఈ సందర్భంగా,జిల్లా వ్యవసాయ అధికారి గత సంవత్సర కాలంలో రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వివరాలను రైతులకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా రైతాంగం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో విజయ వంతంగా అమలు చేయడం జరిగింది అని తెలిపారు.

మెదక్ జిల్లా రైతు సంక్షేమ పథకాల విజయాల గురించి వివరించారు.రైతు భరోసా పథకంసంవత్సరం 2023-24: 263,933రైతులకు194.54కోట్లు రుణ మాఫీ పథకం

మొత్తం: 82,294 రైతులకు ₹604.21 కోట్లు మాఫీ.

2వ విడత (₹1 లక్ష నుండి ₹1.5 లక్ష వరకు): 21,618 రైతులకు ₹204.40 కోట్లు.

రైతు బీమా పథకం

2023 డిసెంబర్ -2024 నవంబర్:1,029 రైతు కుటుంబాలకు ₹54 కోట్లు చెల్లింపు.పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ (2024)మొత్తం పంపిణీ: 5,599 క్వింటాల్స్, 60% రాయితీపై.

జీలుగ:4,017 క్వింటాల్స్.

జనుము:1,582 క్వింటాల్స్

మొత్తం సబ్సిడీ నగదు 3,10,08,966.లబ్దిదారులు: 11,027 రైతులు.పంట నష్ట పరిహారం2024: 957 2, 714.17 25 71,44,250 (10 ₹10,000 )వరి సన్నధాన్యం కొనుగోలు వానాకాలం 2024:307 మంది రైతులకు ₹3,69,75,232 మద్దతు ధర ం ₹79,68,800 బోనస్ చెల్లింపు.

ఈ పండగ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్,మెదక్ జిల్లాలోని రైతాంగం సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ,ఈ పథకాలు రైతుల ఆర్థిక స్థితిని మెరుగు పరుస్తాయని,వాటి అమలులో జిల్లా వ్యవసాయ శాఖ పాటించిన కృషిని ప్రశంసించారు.ఈ విజయాలు రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అంకిత భావంతో,వారి సంక్షేమానికి చేసిన కృషిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.రైతుల అభివృద్ధి అందరి బాధ్యతగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ మరియు జిల్లా ఉద్యాన శాఖ అధికారిప్రతాప్ సింగ్,జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సురేష్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ కరుణాకర్ పాల్గొన్నారు.

# మహిళల సైన్స్ మూఢ నమ్మకాలపై నిర్మూలన

**సమాజంలో యువత పాత్ర**

**కీలకం,మహిళల చైతన్యంతో దేశ అభివృద్ధి**

**మెదక్ పట్టన సీఐ నాగరాజు, జాతీయ సైంటిఫిక్ స్టూడెంట్స్ నరేష్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:నవంబర్ 28:

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో మహిళల రక్షణ, సైన్స్ మూఢనమ్మకాల అనే అంశంపై సమాజంలో యువత పాత్ర చాలా కీలకమని మహిళల చైతన్యంతో దేశం అభివృద్ధి సాధ్యమని మెదక్ పట్టణ సిఐ నాగరాజు సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో మహిళల రక్షణ సైన్సు మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐ నాగరాజు, ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని.దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ నాగరాజు,ప్రిన్సిపాల్ భవాని, సఖి సెంటర్ ఇంచార్జ్ రేణుక, మహిళ సాధికారత కోఆర్డినేటర్ సంతోషిని, పోలీస్ సిబ్బంది అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి




హయత్ నగర్ నీలగిరి వార్త (:నవంబర్ 28):



యువత స్వశక్తితో ఎదగాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం పరిది 9వ,వార్డు లోని హరివిల్లు కాలనీ, లక్ష్మారెడ్డి పాలెం లో తంగడి పల్లి సాయి రెడ్డి, అక్షయ్ రెడ్డి,సబితా భూపాల్ రెడ్డి అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రయుక్తా ఫ్రెష్ చికెన్ , మరియు ప్రయుక్తా వెజిటబుల్స్ అండ్ ఎగ్స్, హోల్ సేల్ అండ్ రిటైల్ దుకాణం ను ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి,7వ,వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణా రెడ్డితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగేందుకు ఆసక్తి చూపుతుండటం అభినందనీయమన్నారు. హరివిల్లు కాలనీ, లక్ష్మారెడ్డి పాలెం పరిసర కాలనీ వాసులకు అతి చెరవలో ఉండే విధంగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కస్టమర్లకు తాజ కూరగాయలను, మరియు నాణ్యత తో కూడిన తాజ చికెన్ ను అందించి వారి మన్ననలను పొంది దిన దిన అభివృద్ధి చెంది మరిన్ని ఏర్పాటు చేయాలని ఆయన అకాక్షించారు. అనంతరం నిర్వహకులు అక్షయ్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి పాలెం పరిసర ప్రాంతాల కాలనీ వాసుల సౌకర్యార్థం ప్రయుక్తా చికెన్, మరియు ప్రయుక్తా వెజిటబుల్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మావద్ద తాజా కూరగాయలు, ఎగ్స్, మరియు నాణ్యతతో కూడిన నాణ్యమైన చికెన్ ను హోల్ సేల్ రేట్లు అందించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర కాలనీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండెం నర్సింహ్మా రెడ్డి, దండెం రామ్ చందర్ రెడ్డి, కొత్త అశోక్ గౌడ్, గంట ప్రభాకర్, పిల్లి బెల్ల మల్లేష్, శ్రీనివాస్ యాదవ్, గంట శ్రీనివాస్ రెడ్డి, చంటి,మధు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

**డిసెంబర్ 1న జింఖానా గ్రౌండ్ లో జరిగే**

**సింహ గర్జనకు పెద్ద ఎత్తున రావాలి**

**ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్**

**కమిటీ చైర్మన్ మన్నె శ్రీధర్**



రాజేంద్రనగర్,నవంబర్ 28,(నీలగిరి వార్త)

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని డిసెంబర్ 1న జింఖానా గ్రౌండ్లో జరిగే సింహ గర్జనకు పెద్ద ఎత్తున మాలలు తరలిరావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ చైర్మన్ మన్నె శ్రీధర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గురువారం రాజేంద్రనగర్ చౌరస్తా వద్దగల గ్రంథాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మన్నె శ్రీధర్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీకు జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ వద్ద మాలల సింహగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు మాలల సింహ గర్జన కరపత్రాలను. వాల్ పోస్టర్లను ఆవిష్కరనలు జరుగుతున్నాయని.డిసెంబర్ ఒకటో తారీకు జరిగే మాలల సింహ గర్జన కార్యక్రమానికి రాజేందర్ నగర్. నుండి మాలలు పెద్ద ఎత్తున బయలుదేరాలని పెద్ద ఎత్తున బయలుదేరి విజయవంతం చేయాలని కోరారు.మాలల కుటుంబాలు అందరూ ప్రతి ఇంటి నుండి బయలుదేరారన్నారు.మాలల ఐక్యతనుచాటి చెప్పుకుని ఆకాశం ఆసన్నమైందన్నారు.మాల మాల అనుబంధం కులాల సోదరీ సోదరీమణులందరూ ఇకనైనా మేలుకోండి అన్నారు.ఈ కార్యక్రమం లో పంబాల రాజు.కుమార్ నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్కూడ కొర్ర రుక్కమ్మకు 60 వేల చెక్కు అందజేత

**సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు అండగా ఉంది**



రాజేంద్రనగర్,నవంబర్29,(నీల గిరి వార్త)

మండల పరిధి లోని నార్కూడ గ్రామానికి చెందిన కొర్ర రుక్కమ్మా కు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లోని నర్కూడా గ్రామానికి చెందిన కొర్ర రక్కమ్మ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం లో సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు భరోసాను ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో శంషాబాద్ మండల నాయకులు నీరటి రాజు ముదిరాజ్ , సందనవెల్లి శ్రీనివాస్ గుండాల విశ్వనాథం నీరటి అశోక్ ముదిరాజ్ కొర్ర శ్రీను నాయక్ పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**మండల కార్మికుల అధ్యక్షులు గణేష్**

రాజేంద్రనగర్,నవంబర్ 28,(నీల గిరి వార్త)




మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని శంషాబాద్ మండలం మధ్యాహ్న భోజన కార్మికుల అధ్యక్షులు గణేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండల పరిధిలో గురువారం మండల విద్యాశాఖ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ రెండు రోజుల రిలే నిరాహార దీక్షలతో పాటు రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు తప్పవని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ లావణ్య సావిత్రి శిరీష భారతమ్మ లక్ష్మీదేవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి చెందినట్టు

**ఎస్ ఎస్ యు ఐ మాజీ కార్యదర్శి జి ఆనంద్.**



రాజేంద్రనగర్,నవంబర్ 28,(నీలగిరి వార్త)

అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందితేనే ఈ దేశం అభివృద్ధి సాధిస్తుందని ఎన్ ఎస్ యూ ఐ మాజీ కార్యదర్శి జీ. ఆనంద్ అన్నారు. గురువారం కాటేదాన్ లో బీసీ ఎస్, ఎస్టీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా జ్యోతి రావు పూలె 179 వర్ధంతి కార్యక్రమానికి అయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య వేదిక ప్రతినిధులతో కలిసి పూలె విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ.రానున్నది అణగారిన వర్గాలదే రాజ్యమని అభిప్రాయపడ్డారు. మహాత్మా జ్యోతి రావు పూలె అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు.అట్టడుగు వర్గాలను విస్మరించిన ఏ ప్రభుత్వాలు అయినా మనుగడ సాధించలేవన్నారు. చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కే. హారినాథ్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధి కి తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా విభాగం అధ్యక్షురాలు ప్రియాంక, కార్యదర్శి మాలతి, రాజేంద్ర నగర్ మండల అధ్యక్షురాలు మాధవి, వర్కింగ్ ప్రసిడెంట్ డి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి  నీలగిరి వార్త**

మాదాపూర్ డివిజన్, ఖానామేట్ గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం లో నిర్వాహకులు ఆహ్వానం మేరకు మాదాపూర్ కంటేస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయన్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహరసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో,ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చెప్పట్టి నిత్య పూజలు, ధ్యానాలతో ఆ స్వామి వారి కృప కటాక్షాలు ఉంటాయన్నారు, ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, మహేష్ యాదవ్, ప్రవీణ్, శ్రీనివాస్ ,యాదగిరి, నాగేష్, వెం కటేష్, అర్జున్, శశాంక్, నరేష్ , అయ్యప్ప స్వాములు, స్థానిక కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సైకిళ్లు పంపిణీ

**మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి**







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద బాలికలకు ఏంపవరింగ్ గర్ల్ స్టూడెంట్స్ పథకంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్, మరియు వెల్జాన్ సంస్థల సంయుక్త సహకారంతో ఉచిత 5 సైకిల్స్ వివిధ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇందు ప్రియ మాట్లాడుతూ, రంగాల్లో సమాజ హిత, సంక్షేమ, ఆర్థిక, విద్యా, వైద్య రోటరీ క్లబ్ కామారెడ్డి వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ముఖ్యంగా విద్యారంగంలోని పేద విద్యార్థినిలకు ఉచిత సైకిల్స్ ఇవ్వడం బాలికా సాధికారిత కై కృషి చేయడం సంతోషకరమని, విద్యార్థినులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులై సమాజానికి తమ వంతు సేవ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రాజనర్సింహారెడ్డి, ప్రతినిధులు శంకర్, నాగ భూషణం, సత్యం, సుధాకర్ రావు, వెంకటరమణ, బాపురెడ్డి, సంతోష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శివకుమార్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం పోలీస్ స్టేషన్ కు నూతనంగా ఎస్సైగా శివకుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఆసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తరతరాలు వాటిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సైకి ఘనంగా స్వాగతం పలికి నిజాంసాగర్ ఎస్సైగా సుధాకర్ 9 నెలలు పాటు పనిచేసి ఎస్సై సుధాకర్ లింగంపేట్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఇటీవల లింగంపేట్ ఎస్సై అరుణ్ కుమార్ లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టు పట్టడం గమనార్థం.

## మాట ఇచ్చాం,చేసి చూపిస్తాం..అన్ని వర్గాల అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్..**



**శేరిలింగంపల్లి  నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా,ఉపాధి,రాజకీయ కుల సర్వే,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అనంతరం తమ కుటుంబ సభ్యుల సమగ్ర వివరాలను తానే స్వయంగా నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని,సమగ్ర ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు,అలాగే సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని,సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే జిహెచ్ఎంసీ అధికారులు లేదా కమిషనర్‌సంప్రదించినివృత్తి చేసుకోవాలన్నారు.

## గెజిటెడ్ అధికారుల సంఘం బలోపేతం మన లక్ష్యం




**రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సమావేశం**

**జిల్లా అధ్యక్షులు రామారావు**

**రాజేంద్రనగర్,నవంబర్ 29,(నీలగిరి వార్త)**

గెజిటెడ్ అధికారుల సంఘం బలోపేతమే మన లక్ష్యం కావాలని గెజిటెడ్ సంఘ అధ్యక్షులు కే రామారావు అన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కె రామారావు, సెక్రటరీ శ్రీనేష్ కుమార్ నోరి ఆధ్వర్యంలో లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు.అందులో ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నారు.రంగారెడ్డి జిల్లా లోగెజిటెడ్ అధికారుల సంఘాన్ని బలోపేతం చేయాలని తీర్మానించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ గెజిటెడ్ అధికారుల సంఘానికి రంగారెడ్డి జిల్లా కలక్టరేట్ కొంగర కలన్ లో ఒక హాల్ ను కేటాయించాలని కలక్టర్ వారిని కలవాలని తీర్మానంచడం జరిగిందన్నారు. 2025 డైరీ క్యాలెండర్ ప్రింట్ చేయించాలని దానిని జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ తో ప్రారంభించాలని నిర్ణయించారు. అదేవిధంగా కొత్తగా ఇద్దరు వైస్ ప్రెసిడెంట్స్ ను నలుగురు జయింట్ సెక్రటరీలను నామినేట్ చేస్తూ తీర్మానించి వారికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అన్నారు. బాలరాజు గౌడ్ వైస్ ప్రెసిడెంట్ గంపా శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ సైదమ్మ జాయింట్ సెక్రటరీ మహేందర్ జాయింట్ సెక్రటర భూక్యా రాకేష్ జాయింట్ సెక్రటరీ నాగేశ్వర్ రావు జాయింట్ సెక్రటరీలను అధికారుల సంఘంలో నామినేట్ చేయడం జరిగింది అన్నారు. రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘ భవనానికి స్థలం కేటాయించాలని కలక్టర్ ని కోరాలని తీర్మానం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యవర్గ సమావేశానికి ఏలూరి శ్రీనివాస్ రావు సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షులు హాజరయి సంఘాన్ని ఎలా బలోపేతం చేయాలి రంగారెడ్డి జిల్లా లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నీ ఏర్పాటు చేయాలన్నారు. దాని ద్వారా జిల్లాలోని సమస్యలను పరిష్కరించు కోవాలని సూచించారు. ఉద్యోగులకు ఇండ్ల స్థలాల కోసం సొసైటీ గా ఏర్పడాలని ప్రతి డివిజన్ లో డివిజనల్ లెవెల్ మీటింగ్స్ ఏర్పాటు చేసి సంఘాన్ని చివరి ఉద్యోగి వరకు తీసుకెళ్ళాలని సూచించారు.ఈ సమావేశానికి టి జి వో సెంట్రల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, శ్రీరామ్ రెడ్డి సిద్దిపేట జిల్లా ప్రెసిడెంట్ మరియు రంగారెడ్డి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ వేంకటేశం, ట్రెజరర్ శ్రీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఎన్ వెంకట్ వైస్ ప్రెసిడెంట్ అలివేలు మంగా వైస్ ప్రెసిడెంట్ రేవతి వైస్ ప్రసిడెంట్ లక్ష్మణ స్వామి జాయింట్ సెక్రెటరీ మహేశ్వరి జయింట్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ ఈ సి ఏం తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి గిద్ద పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ గురువారం నవాబుపేట్ మండల పరిధిలోని చిటిగిద్ద గ్రామంలో పాఠశాలలను ఆకస్మిక తనికి నిర్వహించారు. మొదటగా అంగన్వాడి సెంటర్ -1 తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు. పిల్లలకి అందించవలసిన పౌష్టికాహారాన్ని పరిశుభ్రంగా అందించాలని తెలిపారు.విష సర్పాలు లోపలికి ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి సెంటర్ లో ఎలాంటి సమస్య తలెత్తిన స్థానిక ఎంపీడీఓ కి తెలపాలని అన్నారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల రిజిస్టర్ ను పరిశీలించారు. రిజిస్టర్‌లో సంతకాలు చేసిన ప్రతి ఉపాధ్యాయులు వచ్చారా లేదని విచారించారు. మాథ్స్ టీచర్ రాకపోవడంతో ఎందుకు రాలేదని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు తెలిపిన ఆ లీవ్ లెటర్ పై హెచ్ఎం సంతకం లేకపోవడం సరి అయింది కాదని మండిపడ్డారు. ఏ ఉపాధ్యాయుల అయినా సరే లీవ్ లెటర్ ఇచ్చినప్పుడు పాఠశాల హెచ్ఎం లీవ్ ను శాంక్షన్ చేస్తూ లెటర్ పై సంతకం చేయాలన్నారు. ఉపాధ్యాయుల హాజరపై ప్రధానోపాధ్యాయునికి కచ్చితంగా సమాచారం ఉండాలి అన్నారు. అనంతరం ఉపాధ్యాయుల పేర్లు అడిగి తెలుసుకున్నారు. బయో సైన్స్ టీచర్ ను నటరాజు గురించి తెలపమని అడిగారు. నటరాజ్ యొక్క గొప్పతనం గురించి అడిగిన గాని ఏలాంటి సమాధానం రాలేదు. నటరాజ్ యొక్క హస్తకృతముల గురించి అడిగారు. ఉపాధ్యాయుల నుంచి ఇలాంటి సమాధానం రాకపోవడంతో నటరాజు నాట్యంలో గొప్పవాడని తెలిపారు అదనపు కలెక్టర్. నటరాజు అంటే ఏమిటి అనేది పూర్తి అవగాహన తెలుసుకోవాలని ఉపాధ్యాయునికి సూచించారు. సోషల్ టీచర్ ను పొలిటికల్ పరంగా మరికొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎవరని ప్రశ్నించారు. ఉపాధ్యాయ నుంచి ఏలాంటి సమాధానం రాకపోవడంతో మన ప్రస్తుత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా అని తెలిపారు సబ్ కలెక్టర్. స్పోర్ట్స్ కు సంబంధించిన విషయాలను తెలపమని అడిగారు. ఇంటర్నేషనల్ హైలెట్ న్యూస్ గురించి తెలపమన్నారు. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి ఎవరని అడిగారు సబ్ కలెక్టర్. ఉపాధ్యాయు నుంచి సమాధానం రాకపోవడంతో ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు అని సబ్ కలెక్టర్ సమాధానం ఇచ్చారు. సోషల్ సబ్జెక్ట్ గురించి విద్యార్థులకు బోధించేటప్పుడు జనరల్ నాలెడ్జి కూడా విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయునికి సూచించారు. పాఠశాలలు అందించే సబ్జెక్టులతో పాటు పొలిటికల్ పరంగా జనరల్ నాలెడ్జ్ పై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ ఎంపీడీఓ అనురాధ, ఎంఈఓ రెహమాన్ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా వేగవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే డేటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా వేగవంతంగా నిర్వహించే విధంగా మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమగ్ర సర్వే డేటా ఎంట్రీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే వివరాలను ఆయా కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆన్లైన్ నమోదును వేగవంతం చేసేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రోత్సహించాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ డేటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్ ఆపరేటర్ లను ఎక్కువగా నియమించుకోవాలని తెలిపారు. సర్వే లో సేకరించిన సమాచారం ఫారాలను భద్రపరచాలనీ తెలిపారు. మండల స్థాయిలోని డేటా ఎంట్రీ కూడా వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, కామారెడ్డి మున్సిపల్ డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెనువెంటనే ట్యాబ్ ఎంట్రీలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ట్యాబ్ ఎంట్రీలు వెంటది వెంట నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) తో కలిసి ధాన్యం కొనుగోళ్లు, ట్యాబ్ ఎంట్రీలు, రైతులకు చెల్లింపు అంశాలపై కలెక్టర్ పౌరసరఫరాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం ను పరిశీలించి కొనుగోళ్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం కాంటా చేసి సంబంధిత రైస్ మిల్లలకు తరలించాలని, అదేవిధంగా ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుల బ్యాంక్ ఖాతాలు, తదితర వివరాలను ట్యాబ్ ఎంట్రీలు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ట్యాబ్ ఎంట్రీలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆన్లైన్ లో ట్యాబ్ ఎంట్రీలు చేసిన తరువాత రైతులకు చెల్లింపులు జరుగుతాయని వివరించారు. ట్యూబ్ ఎంట్రీ వివరాలు నమోదు చేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీల పరిశీలనకు ఆయా మండల తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 15 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మలిదశ తెలంగాణ పోరాట తొలి అమరుడుకీర్తిశేషులు పుట్టకొక్కుల పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ గారి 15వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ. మండల. నియోజకవర్గ. జిల్లా. రాష్ట్ర స్థాయిలో గ్రామ గ్రామాన వర్ధంతి సమావేశాలను నిర్వహించి విజయవంతం చేయాల్సిందిగా ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ పిలుపు ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్బంధువులను అనుబంధ సంఘాలు యువత, మహిళా, ఉద్యోగులు, విద్యార్థి మత్స్య సహకార సంఘాలు గ్రామ గ్రామాన ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మన జిల్లాలోనీ అన్ని మండల కేంద్రాలలో 1 డిసెంబర్ 2024 రోజున కూడలి వద్ద అమరవీరుల స్థూపం (ఉంటే) వద్ద ఉదయం 11 గంటలకు అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజు కు ఘనంగా నివాళు ఆర్పించాలని కోరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ఎంపిటీసీ జెడ్పిటీసీలు మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, సంఘం అధ్యక్షులు కార్యవర్గం మరియు ప్రజా సంఘాల ఉద్యమ సంఘాల నాయకులు, ముదిరాజ్బంధువులు అందరూ హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు. మన జాతి ఐక్యత కోసమే జిల్లా ముదిరాజ్ మహాసభ ఈ పిలుపు ఇచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు %ం% కమిటీ తెలంగాణ ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బిబిపేట మండల కొరివి నర్సింలు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడేవిదంగా కృషి చేయాలి:ఎస్పీ అఖిల్ మహాజన్**

**జిల్లా పోలీస్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు.**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని నిషేధిత గంజాయి పీడీఎస్ బియ్యం అక్రమరవాణా జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి (బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సి.ఐ లు కృష్ణ మొగిలి శ్రీనివాస్ మధుకర్ శ్రీలత ఎస్.ఐ లు ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఆగని రుద్రారం చాపల చెరువు దందా





నీలగిరి వార్త /నవంబర్ 28 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

మిర్యాలగూడ రూరల్ ప్రాంతంలో రుద్రారం గ్రామంలో అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా ఆగని చాపల చెరువు దందా నేడు28-11-2024 న ఆటోలో అక్రమంగా తరలిస్తున్న కోళ్ల వ్యర్థాల ను మిర్యాలగూడ ఎఫ్‌సిఐ దెగ్గర గ్రామస్తులు మూడవత్ జగన్ పట్టుకొని ఫోటోలు వీడియోలు సేకరించి ఉన్నతాధికారులకి పంపడం జరిగింది, తక్షణమే మిర్యాలగూడ సబ్ కలెక్టర్ స్పందించి రుద్రారం చెరువు వల్ల ఇబ్బందులు కలుగుతున్నటువంటి చెరువును పరీక్షించి అక్కడ ఉన్నటువంటి జంతువులకి మనుషులకి ఎటువంటి ఆరోగ్య సమస్యలు ప్రాణహాని కలగకుండా చూడాలని వారికి న్యాయం చేయాలని కోరారు.

## నవాబు పెట్ మండల డిప్యూటీ తాసిల్దార్ గృహప్రవేశానికి హాజరైన నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మేనేపల్లి శివప్రసాద్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం

నవాబుపేట్ మండల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత దశరత్ కుమారుని కుమర్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివప్రసాద్ రామకృష్ణ. మర్పల్లి ఆనంద్. నాగిరెడ్డిపల్లి మండల గ్రామ అధ్యక్షులు వెంకట్ , కుమ్మరిగూడ మాజీ ఉప సర్పంచ్ న్యాయవాది గోపాలకృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదిగ రామకృష్ణ ,రమేష్ ,పాల్గొనడం జరిగింది.

## 24వ వార్డులో రుద్రాభిషేకం

### ఆధ్యాత్మిక సేవ మండలి ఆధ్వర్యంలో నిర్వహణ



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ పట్టణంలోని శివాజీ నగర్ కాలనీ మైసమ్మ గుడి ఆవరణలో గురువారం ఆధ్యాత్మిక సేవ మండలి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణ అర్చనలు, అభిషేకాలు చేశారు. అనంతరం పలు భజన పాటలు ఆలపించడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామ స్మరణలతో మార్మోగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీదేవి సదానంద రెడ్డి, ప్రభు నగర్ ఆస్థాన పీఠాధిపతి ఛయన సోమయాజీ, శ్రీశ్రీ బాల మారతాండ మాణిక్య ప్రభు మహారాజ్, కౌన్సిలర్లు స్వాతి, దేవి, పావని, సువర్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్ల పల్లి రమేష్ కుమార్, నవీన్ కుమార్, మల్లేష్, అమరేందర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సేవా మండలి ప్రతినిధులు రాజు, వెంకట్, భోగేష్, సుభాష్ శర్మ, రవి పంతులు, కార్తీక్, విక్రమ్, కాలనీ పెద్దలు సదానంద రెడ్డి, రామ్ రెడ్డి, జగన్నాథ రెడ్డి, సోమ నర్సింలు, సుధాకర్ గౌడ్, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మేము సైతం మా జాతిని కాపాడుతాం అంటున్న మహిళలు

### హలో మాల చలో హైదరాబాద్





నీలగిరి వార్త, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తిలక్ నగర్ లో నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు పిలుపు మేరకు మహిళలు, పెద్దలు,యువకులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ మేరకు మహిళలతో కలిసి హలో మాల చలో హైదరాబాద్ వాల్ పోస్టర్ ను ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ దగ్గుపాటి బాబురావు గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ మనలో ఐక్యత లేన న్నాళ్ళు మనలను అణగ త్రొక్కాలని ప్రతి ఒక్కరు చూస్తు న్నారని,అనాది నుంచి వస్తున్న రాజ్యాంగం విలువలను, హక్కులను కొంతమంది అవసరాలకు వాడుకుంటున్నారని అన్నారు.మనలో చైతన్యం రానంతవరకు మనలను చిన్న చూపుగా చూస్తూనే ఉంటారని,ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాటం ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలని,ఎటువంటి సంప్రదింపులు లేకుండా వర్గీకరణకు అనుకూలంగా సమాధానం ఇచ్చి అన్నదమ్ముల్లా ఉన్న మనల్ని రోడ్డుపాలు చేసి పెత్తందారులు నాటినుండి నేటి వరకు మనల్ని అణగా ద్రొక్కుతున్నారని, ఎంతవరకు సహిద్దాం,ఎంతవరకు ఓపిక పడదాం,ఎంతవరకు చేతకాని వారిలా చేతులు ముడుచుకొని ఉందాం,మన ఇంటి సమస్య ఇది మనమే పరిష్కరించుకోవాలని అన్నారు.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడాల్సిన అవసరం మనకు లేదని, డిసెంబర్ 1న,జరిగే సమావేశానికి మన మాలలు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ మాల కుల పెద్దలు కుడితోట్టి ఇరిమియా, కోల్లపూడి కళ్యాణ్,మామిడి ఇమ్మానియేల్,కోల్లపూడి ఏసురత్నం, పెద్దలు కోలపూడి దయాకర్,రాష్ట్ర కో- కన్వీనర్ లచ్చిమల నరసింహారావు, కోలపూడి డేవిడ్,జిల్లా కో-కన్వీనర్, గొట్టిముక్కల రాములు,దాసరి పున్నయ్య, బుల్లెద్దు అరుణ్, రాము, ప్రవీణ్,వినోద్, అరుణ్,ఇశ్రాయేలు, కాంతయ్య, అశోక్, రాజేష్,మహిళలు నీలమ్మ,పద్మ,నిర్మల, సురేఖ, జ్ఞానమ్మ, మమత,కరుణమ్మ, సుశీల, అరుణ, మణి, కాంతమ్మ ,కవి, సౌజన్య,కాంతమ్మ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి

### తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి

### ప్రమాణస్వీకారం చేసిన పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ



నీలగిరి వార్త, సూర్యాపేట :-

విద్యాపరంగా ఇప్పుడిప్పుడే పద్మశాలిలు అభివృద్ధిలోకి వస్తున్నప్పటికి ఆర్థికబలం లేక రాజకీయంగా ఎదగలేకపోతున్నామని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి అన్నారు. గురువారం స్థానిక పద్మశాలి భవన్లో సూర్యాపేట పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1921లో స్థాపించిన అఖిల భారత పద్మశాలి సంఘానికి అనుబంధంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సంఘానికి 103 సంవత్సరాలు చరిత్ర ఉందన్నారు. సమాజంలో ఏ కుల సంఘం రాక ముందే మొట్ట మొదటిగా పద్మశాలి కులస్తులు సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారని గుర్తు చేశారు. పద్మశాలిలు ఇప్పుడు విద్యాపరంగా బాగానే ఉన్న ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఇందుకు మనం ఎంచుకున్న చేనేత వృత్తి కూడా కారణంగా చెప్పవచ్చున్నారు. పొద్దంతా పని చేస్తే నెలకు 12వేల రూపాయలు వస్తే అవి కుటుంబ పోషణకు కూడా సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక బలం లేక పోవడంతో రాజకీయంగా మనం ఎదగలేకపోతున్నామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి లు పోటి చేయాలని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు కులస్తులను ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలీల సమస్యలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలిలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాటగా తెలిపారు. అలాగే సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు తగిన సహకారం అందిస్తామన్నారు. అనంతరం తెలంగాణ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా మిట్టకోల సతీష్, ఉపాధ్యక్షులుగా కోట వీరయ్య, గంజి శ్రీనివాస్, తలిశెట్టి శ్రీనివాస్, మారుతి, ప్రధాన కార్యదర్శిగా ఎలె ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా పరకాల శ్రీనివాస్, కేతం వెంకన్న, పరకాల ప్రవీణ్, రెబ్బ శ్రీనివాస్, కోశాధికారిగా మిట్టకోల మధు బాబులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి వేణుగోపాల్, మహిళా అధ్యక్షురాలు నక్కా రమాదేవి, నాగుల వాసు, జిల్లా కార్యదర్శి సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద హేమలత, ఉద్యోగ సంఘం అధ్యక్షులు నగేష్, యువజన అధ్యక్షులు సిలివేరు సతీష్, ప్రధాన కార్యదర్శి ఎలె ప్రభాకర్, చేనేత విభాగం అధ్యక్షులు ముశం వెంకటనారాయణ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో అత్యధిక ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



### నియోజకవర్గం చేవెళ్ళ: శాసనసభ్యులు కాలే యాదయ్య ..

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు:కాలే యాదయ్య

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి చేవెళ్ల

చేవెళ్ళ మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయం నుండి వచ్చిన నియోజకవర్గనికి సంబంధించిన 66మంది లబ్ధిదారులకు చెక్కులను మరియు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 44 మంది లబ్ధదారులకు చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు కాలే యాదయ్య .ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య ,మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో ఎవరో చెక్కులు పంపిణీ చేస్తారని ఆందోళన చెందవద్దు, మా క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆసుపత్రి పేపర్లు తీసుకువచ్చి ఆన్లైన్ చేయించుకోవాలని, మీకు మా సిబ్బంది ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటారు. ప్రతి నెలలో మీకు చెక్కులు అందజేస్తున్నాం మీరు దళారులను నమ్మవద్దు, మీకు సదా మీ సేవలో ఎల్లవేళలా మా సిబ్బంది అందుబాటులో ఉంటారు. మీకు ఏదైనా ఇబ్బంది కలిగితే నా దృష్టికి తీసుకురావాలని అని అన్నారు ఈరోజు 66మంది లబ్ధిదారులకు 28లక్షల 61వేల 7 వందల రూపాయలు గల చెక్కులు, చేవెళ్ల మండలానికి సంబంధించిన 44 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులనుఅందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి , చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ , నవబుపేట్ మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా సింగ్ నాయక్ , నియోజవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ భరత్ భూషణ్ ఐ ఆర్ టి ఎస్ రిటైర్డ్ ఆఫీసర్ కలిసిన టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తనుగుల జితేందర్ రావు



నీలగిరి వార్త/ నవంబర్ 28 నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్

ఐ ఆర్ టి ఎస్ రిటైర్డ్ ఆఫీసర్ ను వారి నివాసంలో యాప్రాల్ లోమర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ జితేందర్ రావుతనుగుల టీవైజేఫ్ ప్రెసిడెంట్ మరియు జీవన్ టీవైజేఎఫ్ వైస్ ప్రెసిడెంట్, మహబూబాబాద్ డిస్టిక్ ప్రెసిడెంట్ టీవైజిఎఫ్ పస్తంసైదులు , కాకతీయ యూనివర్సిటీ ప్రెసిడెంట్ రాజేందర్, కలిసి వారి సేవా కార్యక్రమాలను గుర్తించి కొనియాడి సాలువతో సత్కరించారు అలానే మా యూనియన్ కు మీ సహాయ సహకారాలు ఉండాలని టి వై జెఫ్ అధ్యక్షులు వారిని కోరారు దానికి వారు స్పందిస్తూ ఎల్లప్పుడునా వంతుసహకారంమీకుఉంటుందిఅనివారు తెలుపారు .

## బాధితులకు ఓదార్పును ఇస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.



రాజేంద్రనగర్, నవంబర్ 28,(నీల గిరి వార్త)

సీఎం సహాయనిధి చెక్కులు పేదలకు వరంలా మారుతున్నాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని పిల్లోనిగూడ గ్రామంలో గురువారం అనారోగ్యానికి గురై ఇటీవల కోలుకున్న గ్రామనివాసి టి కార్తీక్కు సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు అనారోగ్యానికి గురైన వారికి సీఎం సహాయనిధి చెక్కులు వరంలా మారాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీరాటి రాజన్న.రవీందర్ నాయక్. కే నరసింహ. శ్రీశైలం గౌడ్ . జుర్కి రమేష్ పటేల్. పి సుధాకర్ పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాచమల్ల జగన్ మోహన్ కు ఘన సన్మానం



రాజేంద్ర నగర్, నవంబర్ 28,(నీలగిరి వార్త)

జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గా నియమితులైన రాచమల్ల జగన్ మోహన్ ను కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ పురపాలక పరిధి లో గురువారం ఇటీవల రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా శంషాబాద్ సిద్ధాంతి గ్రామ ప్రాంతానికి చెందిన రాచమల్లు జగన్ మోహన్ నియమించిన విషయం విదితమే ఐతే గురువారం పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పట్టణ ముదిరాజ్ అధ్యక్షులు బొబ్బిలి కృష్ణయ్య , హనుమంతు ముదిరాజ్ బి ఆర్ ఎస్, నాయకులు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## నేటి నుండి సిపిఎం సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలు

### ఏర్పాట్లు పూర్తిచేసిన ఆహ్వాన సంఘం - నేడుబహిరంగ సభ.

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాక

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సిపిఎం సూర్యాపేట జిల్లా తృతీయ మహాసభలు నవంబర్ 29,30, డిసెంబరు 1 తేదీలలో పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్ర బిందువుగా ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ మహాసభల విజయవంతం కై గత 20 రోజులుగా8 కమిటీలుగా ఆహ్వాన సంఘంగా ఏర్పడి మహాసభల విజయవంతంకై ఏర్పాట్లు పూర్తి చేసిందని, ఈ మహాసభల ప్రచారం కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రధాన వీధుల్లో వాల్ రైటింగ్, సిపిఎం పార్టీ జెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరణ చేశారని ఒక ప్రకటన లో తెలియజేశారు. సూర్యాపేట పట్టణం ఎర్రమయంగా తయారు అయిందని, ఈ మహా సభలకు జిల్లా వ్యాప్తంగా 500 మంది ఎంపిక చేసిన ప్రతినిధులుల తో పాటుఆహ్వానితులు, సీనియర్ సిటిజన్స్ ఈ మహాసభలో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు. సూర్యాపేట పట్టణంలో మహాసభల ప్రచారానికై మైకు ప్రచారం విస్తృతంగా చేపట్టారు. మహాసభల నిర్వహణకోసం జిల్లావ్యాప్తంగా సిపిఎం పార్టీ శ్రేణులు ఇంటింటికి సిపిఎం పేరుతో ప్రజల వద్దకు వెళ్లి మాస్ ఫండ్ క్యాంపెయిన్ చేపట్టగా ప్రజల నుండి విస్తృతంగా స్పందన వచ్చిందని తెలియజేశారు.

**నేడు బహిరంగ సభ...**

సిపిఎం పార్టీ జిల్లా మహాసభల ప్రారంభం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో వేలాది మందితో బహిరంగ సభనిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు కుడ కుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్లు నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభం అవుతుందని సిపిఎం పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ప్రదర్శనకు ముందు1000 మంది యువకులచే రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు జరగనుంది. ఈ కవాతు ప్రదర్శన 500 మంది కోలాట దళం, డప్పు కళాకారులతో పాటు విచిత్ర వేషధారణలు ఉంటాయి. ర్యాలీ అనంతరం వేలాది మందితో గాంధీ పార్కులో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకుసిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,మల్లు లక్ష్మి హాజరవుతున్నారని పార్టీ నాయకులు తెలియజేశారు.




మహాసభలకు ఏర్పాట్లు పూర్తి...

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవంబర్ నెల 29,30, డిసెంబర్ 1 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా తృతీయ మహాసభల ఏర్పాట్లు పూర్తి అయ్యాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మహాసభల సందర్భంగా నవంబర్ నెల 29న గాంధీ పార్క్ లో జరిగే బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా రెండు రోజులపాటు హాజరయ్యే ప్రతినిధులకుఎలాంటి లోటుపాట్లు లేకుండాఅన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు.

# గురువారం సందర్భంగా బాబా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**ఆకలి అనువారికింత అన్నం పెడదాము**

**1314 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నార్తులకు అన్నదానం**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1314 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున లక్ష్మీగణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర మరియూ సాయినగర్ బాబా ఆలయం వద్ద పేదలకు మరియూ అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని జన్మదినోత్స వాన్ని పురస్కరించుకుని రామడుగు శరత్ చంద్ర ప్రజ్ఞ దంపతులు జీ తెలుగు న్యూస్ చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బండి శ్రీకాంత్ తిప్పర్తి జగన్ చారి రాధ తిప్పర్తి సాయిరాం సౌమ్య మహారాష్ట్ర సిన్నార్ తాలూకా వాస్తవ్యులు బండారి రాజేందర్ మంగేశ్వరి (కళావతి) జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్ చంద్ర శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను ద్వారా సంప్రదించాలని అలాగే మీ ఇంట్లో గాని ఫంక్షన్ హాల్లో గాని తినే ఆహార పదార్థాలు మిగిలితే ట్రస్టు సభ్యులకు సమాచారం అందిస్తే వారు పేదలకు అన్నార్తులకు పంచిపెట్టడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ ఓడ్యాల వేణు చల్లా సత్తయ్య ప్రతాప నటరాజు సగ్గు రాహుల్ దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు





కారేపల్లి నీలగిరివార్త ప్రతినిధి సుమంత్

కారేపల్లి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో గురువారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు గొప్ప ఆదర్శవంతుడని గొప్ప సంఘ సంస్కర్త అని అన్నారు ఆనాటి కాలంలో దేశాన్ని పట్టి పీడిస్తున్న అంటరాని తనాన్ని రూపు మాపిన గొప్ప నాయకుడని కొనియాడారు అంటరాని తనం వెట్టి సాకిరీ విధానం వితంతు వివాహము మహిళలపై వివక్షత పురుషుల ఆధిక్యత పై అనేక ఉద్యమాలు చేసి అనేక సంఘ సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు అలాంటి మహానుబావుణ్ణి అందరం గుర్తుచేసుకొని నివాళులు అర్పించడం మన కర్తవ్యం అని అన్నారు ఈ సందర్భంలో భద్రాచలం ఐటీడీఏ పిఓ ఆధ్వర్యంలో పంపించిన వంటి ఉద్దీవకము పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈకార్యక్రమంలో ఎం నాగేశ్వరరావు డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు డి బిక్ష జి సక్రం బి వెంకటేష్ ఎం రాంబాబు డి తార సిహెచ్ వెంకటేశ్వర్లు జీ వెంకన్న ఎం శివ ఏఎన్ఎం శ్రావణి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలి.

**టీఎస్ యుటిఎఫ్ డిమాండ్.**



ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 28 :

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవి) సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు,ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్లు అందరికీ పోస్టుకు తగ్గ మినిమం వేతనం మంజూరు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మినిమం టైం స్కేల్ సాధన కోసం గురువారం న్యూ లక్ష్మీపురం కేజీబీవీ ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వి.రాంబాబు,షేక్.జహీర్, మండల ఉపాధ్యక్షులు బి.కిషన్, మండల కమిటీ సభ్యులు రవికిరణ్, నిరసన ప్రదర్శనలకు హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేజీబీవీ లలో కేర్ టేకర్లను నియమించాలని, పిల్లల డైట్ చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం అందించాలని, వర్కర్ నుండి స్పెషలాఫీసర్ వరకు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే జనవరి 7న జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష ,ఫిబ్రవరిన చలో అసెంబ్లీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేజీబీవీ ల బాధ్యులు కవిత, స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర, కేజీబీవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని కొనసాగించాలి

**నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయం నందు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ద రాములు, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ, సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ ఫులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. మహాత్మ జ్యోతిరావు పూలే అంటరాని తనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు అందరికి ఉచిత విద్యను అందించడానికి పోరాటం చేశారు. కుల నిర్మూలన కావాలని ఆనాడే సత్యశోధకు శోదక్ సమాజాన్ని నిర్మించి వివాహాలను జరిపించడం జరిగిందన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు నిలిచారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి సామాజిక ఉద్యమ కారులుగా నిలిచారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. 1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో ఫులే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్క పోరాడాలని నిశ్చయించుకున్నాడు. 1877లో సత్యశోధక సమాజం తరపున 'దీనబంధు' వార పత్రిక ప్రారంభించాడు. బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీలు బానిసలుగా ఉండడానికి బ్రాహ్మణీయ దోపిడీ, అణచివేత, వివక్షలను అర్థం చేసుకోకపోవడం, అందుకు చదువు లేకపోవడమే మూలమని ఫులే గ్రహించాడు. 1834-38 కాలంలో ఫులే మరాఠీ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం ప్రారంభించారు అని తెలిపారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు మహాత్మ జ్యోతిరావు పూలే చరిత్రను తెలుసుకొని అతని అడుగుజడలో నడుస్తూ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాన్ని కొనసాగించే దిశగా ఉద్యమాలు చేయాలన్నారూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా చరిత్రను పాఠ్య పుస్తకాలలో తొలగించే కుట్ర జరుగుతుందని అన్నారు. బహుజనులు అందరూ మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో అంబెడ్కర్ సంగం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మలన్న, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరెని సందీప్ కుమార్, బీసీ సంగం జిల్లా అధ్యక్షులు శివరములు, అంబెడ్కర్ సంగం జిల్లా అధ్యక్షులు కొత్తల గంగారాం, డి.ఎస్.పి జిల్లా బాద్యులు అరవింద్,చాకలి సాధన సమితి జిల్లా అధ్యక్షులు రాజయ్య,ప్రముఖ న్యాయవాది నాగభూషణం, భూమయ్య,మనోజ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాజ్ దేశాయ్ ఆయన కుమారుడికి కన్నీటి వీడుకోలు

**శోక సంద్రంలో ఉన్న బస్సాపూర్**

**చివరి చూపు చూడనికి తరలివచ్చిన వేలాది జనం**

**అంతిమయాత్రలో పాల్గొన్న ప్రముఖులు**

**ఆయన , ఆయన కుమారుని ఆత్మకు శాంతి**

**కలగాలని భగవంతుని ప్రార్థించిన ప్రముఖులు**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అన్నదాత.. ధర్మదాత. భూదాత ఇకలేరు అని తెలుసుకొని, నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం బస్వాపూర్ గ్రామస్తులు జీర్ణించుకోని లేకపోతున్నారు. తమ పెద్దమనిషి ఆయన కుమారుడు కారు ప్రమాదంలో బుధవారం మృతి చెందడం పట్లహో బస్వాపూర్ గ్రామస్తులు శోక సంద్రంలో మునిగిపోయారు. తమకు అన్ని విధాలుగా అండగా ఉన్న ఆ పెద్దమనిషి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గురువారం బస్వాపూర్ లో అంత్యక్రియలు నిర్వహించారు. శివరాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజశేఖర్ చివరి చూపు చూడడానికి పెద్ద ఎత్తున ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి కాకుండా, మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆయనకు, ఆయన కుమారుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. పెద్ద కుమారుడు చంద్రశేఖర్ తన తండ్రికి, తన సోదరుడికి అంత్యక్రియ చేశారు.. మాజీ జెడ్పిటిస సభ్యులు శివరాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజశేఖర్ కారు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని బుధవారం నుంచి అంత్యక్రియలు అయ్యేవరకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులతోనే ఉన్నారు. వారికి ధైర్యం కల్పించారు. శివరాజ్ దేశాయ్ తో ఉన్న సన్నిత సంబంధాలు, తెలుసుకొని కంటతడి పెట్టారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి. ఇద్దరి పార్థివ దేహానికి పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు, వీరితోపాటు, భాజపా మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ, ఆగ్రో పరిశ్రమ చైర్మన్ కాసుల బాలరాజు, జూకల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలు అయ్యేవరకు బస్వపూర్ లోని ఉండిపోయారు. సీనియర్ నేత శివరాజ్ దేశాయ్, ఆయన కుమారుడు రాజశేఖర్ అంత్యక్రియలు గురువారం బస్వాపూర్ లో నిర్వహించారు. శివరాజ్ దేశాయ్ కి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

**మనుమరాలకు ఎంబిబిఎస్ సీట్ వచ్చిందని ..**

తన చిన్న కుమారుడు రాజశేఖర్ కుమార్తె గాయత్రికి ఎంబిబిఎస్ సీటు రావడంతో, హైదరాబాద్లో గాయత్రి తో పాటు, ఆమె నాయనమ్మ అక్కడ ఉండడానికి ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని ,అక్కడ వీరికి కావలసినహా వసతులు ఏర్పాటుచేసి. బుధవారం తన స్వగ్రామానికి భార్య, కుమారుడు రాజశేఖర్ , రాజశేఖర్ భార్య అరుణ తో కలిసి వస్తుండగా మెదక్ జిల్లా అల్లాదుర్గ వద్ద జరిగిన కారు ప్రమాదంలో తండ్రి శివరాజ్ దేశాయ్, కుమారుడు రాజశేఖర్ మృతి చెందారు. భార్య లక్ష్మీబాయి, కోడలు అరుణ తీవ్ర గాయాలకు గురయ్యారు ఈ ఘటన బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. తన మనమరాలు ఎంబిబిఎస్ సీట్ సాధించిందని ఎంతో సంబరపడ్డ శివరాజ్ దేశాయ్ ఆయన కుటుంబం మనమరాలు డాక్టర్ అయ్యేవరకు లేకుండా తండ్రి తో పాటు, శివరాజ్ దేశాయ్ కనిపించని లోకానికి వెళ్లడంతో ఆ కుటుంబం జీర్ణించుకోలేక పోతుంది. తన భర్తతోపాటు, తన కుమారుడు చనిపోవడం పట్ల ఆ కుటుంబం రోదన పలువురిని కలిసి వేసింది.

# జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ఎస్సీ కాదు... బిసి

**ఈ విషయంపై జనవరి 8న తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించాను.**

**ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు తో రాజీ పడే ప్రసక్తి లేదు**

**న్యాయస్థానం లో తనకు న్యాయం జరుగుతుంది**

**జుక్కల్ లో ఉప ఎన్నిక కాయం**

**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు ఎస్సీ వర్గానికి చెందినవాడు కాదని, ఆయన బిసి వర్గానికి చెందిన వ్యక్తిగా తాను ఆధారంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందని జుక్కల్ బారసా మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే వెల్లడించారు. ఆయన గురువారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం లోబడి తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఎమ్మెల్యేగా పోటీ చేశారని. ఈ విషయంలో తోట లక్ష్మీకాంతరావు ఎస్సీ కాదు, బీసీ వర్గానికి చెందిన వాడని తాను ఎన్నిక పిటిషన్ వేయడం జరిగిందని. న్యాయస్థానంలో తనకు అనుకూలంగా తీర్పు వస్తుందని హనుమంత్ షిండే ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుతో జీవితంలో ఎప్పుడు కూడా రాజీ పడేది ప్రసక్తే లేదని కరాకండిగా తేల్చి చెప్పారు. ఇటీవల తాను, కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మి కాంత్రావుతో రాజీ పడ్డట్లు సోషల్ మీడియాలో వార్తలు వచ్చిన విషయాన్ని హనుమంత్ షిండే ఖండించారు. తాను 15 ఏళ్ల కాలం పాటు జుక్కల్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పనిచేశానని ఎక్కడైనా అవినీతికి, అక్రమాలకు పాల్పడినట్లు ఉంటే రుజువు చేస్తే తాను రాజకీయం నుంచి తప్పుకుంటాను అని భారస మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే వెల్లడించారు. తన జీవితం తెల్ల కాగితం లాంటిదని ఎప్పుడు ఎవరైనా తాను తప్పు చేసినట్లు రుజువు చేస్తే తలవంచుతానని మాజీ ఎమ్మెల్యే వెల్లడించారు. ఎక్కడి నుంచో వచ్చి జుక్కల్ ఎమ్మెల్యేగా తోట లక్ష్మీ కాంత్రావుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయానికి కష్టపడితే. ప్రస్తుతం వారిపై తిరుగుబాటు చేస్తున్నారని హనుమంత్ షిండే ఆరోపించారు . తోట లక్ష్మీకాంత్ రావు ఏడాది పాలనలో జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆయనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని హనుమంత్ షిండే వెల్లడించారు. విజయానికి కృషి చేసిన వారిపై వారి సంగతి చూస్తానని హెచ్చరిస్తున్నారు అంటూ హనుమంత్ షిండే వెల్లడించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వడానికి ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఈ విషయంపై జుక్కల్ నియోజకవర్గం చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ గాంధీభవన్ వద్ద ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించాలని. లక్ష్మీకాంతరావు అవినీతిని అక్రమాలకు కాంగ్రెస్ పెద్దలు దృష్టికి



తీసుకువెళ్లిన విషయాన్ని హనుమంత్ షిండే గుర్తు చేశారు. మంచి నాయకున్ని ఓడించి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు గెలిపించినందుకు జుక్కల్ నియోజకవర్గం ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే పేర్కొన్నారు. ఎప్పటికీ తాను జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి కష్ట నష్టాల్లో పాలు పంచుకుంటానని, ఎవరు మనోధైర్యం కోల్పోకుండా ఉండాలంటూ బారసా నాయకులకు , కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు భరోసా కల్పించారు.

# ఎడవెల్లి యోగానంద లక్ష్మీ నరసింహుడికి 4 కోట్ల 75 లక్షలు

**బుధవారం జీఓ జారీ చేసిన ప్రభుత్వం**

**డిప్యూటీ సీఎం భట్టికి ప్రత్యేక ధన్యవాదాలు**

**తెలిపిన కందిమల్ల వీరబాబు**

ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 28



ఎడవెల్లి యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అభివృద్ధి పనుల కోసం కందిమల్ల వీరబాబు,గ్రామ పెద్దలు,గ్రామ కాంగ్రెస్ నాయకుల సహకారంతో చొరవతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాలుగు కోట్ల డెబ్బై నాలుగు లక్షల యాభై వేల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనుల కోసం జీఓ జారీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధిర నియోజక వర్గ బీ బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు డిప్యూటీ సీఎం కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా చేయలేని పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరంలోనే చేస్తుందని మధిర నియోజకవర్గ వ్యాప్తంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సారధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది అని తమ గ్రామ ఎడవెల్లి యోగానందలక్ష్మీనరసింహస్వామి దేవాల యానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిం చినందుకు ఎడవెల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు.

# రక్త దానం ప్రాణ దానంతో సమానం

**అయ్యప్ప మాలలో ఉండి రక్తదానం**

ముదిగొండ నీలగిరి వార్త నవంబర్ 28



ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన సురభి గోపి గౌడ్ (స్వామి) అయ్యప్ప మాలలో ఉన్నారు. తన స్నేహితుల ద్వారా ఒక మహిళకి గర్భ సంచి సర్జరీ చేస్తున్నారని "ఓ" పాజిటివ్ బ్లడ్ అత్యవసరంగా కావాలని అడగగా వెంటనే స్పందించి తన ముఖ్యమైన పనులను సైతం వదులుకొని అయ్యప్ప మాలలో ఉండి కఠిన దీక్ష చేస్తూ సకాలంలో ఆసుపత్రికి వెళ్లి ప్రాణం కన్నా ముఖ్యమైనది ఏది లేదు అనుకొని రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నాడు.. ఈ సందర్భంగా పేషెంట్ బందువులు,గ్రామస్తులు స్వామిని అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సత్తా చాటుతున్న సాయి మెరిట్ హై స్కూల్ స్కూల్ విద్యార్థులు

**ఎమ్.ఈ.ఓ చేతుల మీదుగా మండల స్థాయి వ్యాస రూప పోటీలో ప్రథమ బహుమతి స్వీకరణ**



ముదిగొండ మండలం నవంబర్ 28

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల నందు మండల స్థాయి వ్యాస రూప పోటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి, కాంప్లెక్స్ సి ఆర్ పి వీరయ్య, కమలాపురం సాయి మెరిట్ మోడల్ స్కూల్ డైరెక్టర్ కందుల శంకరయ్య, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.. ఈ పోటీలో ప్రథమ బహుమతి సాయి మెరిట్ విద్యార్థిని కె .దివ్య( 9వ తరగతి), రెండవ బహుమతి జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల విద్యార్థి కొత్తపల్లి తేజశ్రీ (పదవ తరగతి) గెలుపొందారు.

# ప్రజా సంక్షేమ కార్యక్రమాల ప్రసారానికి సిద్ధమైన ప్రచార రథం




భద్రాచలం నీలగిరి వార్త :

శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అదేశాలమేరకు ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలు-2024లో భాగంగా గురువారం రాష్ట్రం మరియు నియోజకవర్గస్థాయిలో ప్రభుత్వం సమకూర్చిన పలు అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు, ప్రజావిజయాలను నియోజకవర్గ ప్రజానీకానికి సాటిచెప్పేందుకు క్యాంపు కార్యాలయం వేదికగా స్థానిక కాంగ్రెస్ నాయకుల సమన్వయంతో కళాకారులు, కళాబృందాలచే ముమ్మర ప్రచారానికి ప్రజా విజయోత్సవరథంను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రత్నం, రమాకాంత్, బొంబోతుల రాజీవ్, అరికెల్ల తిరుపతి రావు, నర్రా రాము, చింతాడి చిట్టిబాబు, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, మామిడి పుల్లారావు, రామకృష్ణ యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే కొండా దంపతుల లక్ష్యం.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఓ సిటీలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరిస్తు ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతులు అందుబాటులో ఉంటారని ఏ సమస్యలున్నా ప్రజలు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని కార్యకర్తలకు నాయకులకు ఏ ఆపద వచ్చిన కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఈ సందర్భంగా కొండా మురళీధర్ రావు ప్రజలకు మరోసారి స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి క్యాంపు కార్యాలయానికి తమ సమస్యలను విన్నవించుకోవడానికి వస్తున్న సందర్భంలో వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండ ఈరోజు నుంచి మధ్యాహ్నం భోజన కార్యక్రమాన్ని కొండా మురళీధర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని అక్కడికక్కడ పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో లెప్రసి పై శిక్షణ కార్యక్రమం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు అధ్యక్షతన డిఎంహెచ్ఓ కార్యాలయం మీటింగ్ హాల్లో లెప్రసీ అవగాహన, కేసుల నిర్ధారణ పై జిల్లాలోని నోడల్ సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగినది. జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలన కార్యక్రమం వరంగల్ జిల్లాలో రెండు డిసెంబర్ నుండి 15 డిసెంబర్ వరకు ఉదయము 6 గంటల నుండి 9 గంటల వరకు ఇంటింటి సర్వే ఆశా కార్యకర్తలు ,ఆరోగ్య కార్యకర్తలు ,ఆరోగ్య సిబ్బంది ద్వారా చేయడం జరుగుతుందని తెలిపినారు .ప్రజలు స్వచ్ఛందంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సహకరించి ఒంటిపైన పాలిపోయిన , రాగి రంగులో, స్పర్శ జ్ఞానం లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి సూపించాలని, చెవి వెనక, ముంజేతులు, కాళ్లు ఉపరితల నరములు, చెవివేలుపల నూనె రాసినట్లు బొడిపెలు ఉన్నచో, పరీక్షలు చేయించుకొని డాక్టర్ సలహా మేరకు తగిన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. కుష్టి వ్యాధి పెద్ద రోగం కాదని మనం చేసిన పాపాల వల్ల వచ్చిందని గాని, శాపం వల్ల వచ్చిందని అని భావించవద్దు, కుష్టి వ్యాధి మైకోబాక్టీరియం లెప్టి అనే బ్యాక్టీరియా వలన వస్తుందని ఇది అన్ని రోగములవలనే నయమవుతుందని తెలిపినారు. కుష్టి వ్యాధితో బాధపడుతూ అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలతో సరిచేసి నయం చేయవచ్చునని, ప్రజలంతా సహకరించి తమ వ్యాధులకు తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు . శిక్షణానంతరం సర్వేకు సంబంధించిన ఐఇసి మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నరసింహారెడ్డి, డిపిఎం ఓ లు వెంకన్న ,అనుపమ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నోడల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్తీక మాస పవిత్ర రోజుల సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం కార్తీక మాసం సందర్భంగా యాదగిరిగుట్ట లోని లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొమురెల్లి వీరభద్ర స్వామి నీ దర్శించుకున్న గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# వికలాంగులకు, అనాధలకు, వృద్ధులకు,చలికోట్ల వితరణ



భద్రాచలం నీలగిరి వార్త :

స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి కార్యాలయంలో బడుగు, బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అప్పన్న దాసుబాబు సహకారంతో సంస్థ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వికలాంగులకు, వృద్ధులకు చలికోట్లను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, భారత నాస్తిక సమాజం అధ్యక్షులు జిడి సారయ్య, సామాజిక ఉద్యమ నాయకులు డాక్టర్ భాను ప్రసాద్‌లు పాల్గొని మాట్లాడుతూ వేల సంవత్సరాల కట్టుబాట్లని, సాంప్రదాయపు మూడ సంకెళ్ళని తెంచి చీకటి నిండిన ప్రజల జీవితాల్లో విద్యా జ్యోతిని వెలిగించిన ఆయన జీవితం మనందరికీ ఆదర్శమని, స్త్రీలని బంధించి పెట్టిన వంటింటి జైలు గోడల్ని బద్దలు కొట్టి మనిషికి మనిషికి మధ్య మానవత విలువల్ని నాటి తన జీవితమంతా బహుజన బతుకుల కోసం ఖర్చు చేసి గులాంగిరిని అణిచివేసిన మహాత్ముడు పూలే అన్నారు. విద్యలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయుడి 134 వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు కోట ప్రభాకర్, మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, అర్జున్, అప్పారావు, రాణి, రమాదేవి, కుమార్,సామాజిక ఉద్యమ నాయకులు అలవాల రాజాపెరియర్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు రాగం నిర్మలానందం,మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు జానకిరామ్, రామకృష్ణ, శ్రీనివాస్ వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

# ఏవివిలో అత్యంత వైభవంగా వ్యవస్థాపక జన్మ దినోత్సవ వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం స్థానిక ఏవివి విద్యా సంస్థలో నిర్వహింపబడిన విద్యా సంస్థల వ్యవస్థాపక జన్మ దినోత్సవ వేడుకల కార్యక్రమం ప్రారంభానికి ముందే ఈనాటి కార్యక్రమ ముఖ్య అతిథి ఏవివి పూర్వ విద్యార్థి, పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి విద్యా సంస్థల ప్రాంగణానికి ఉదయమే విచ్చేసి విద్యా సంస్థల (ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ మరియు పి.జి. కళాశాలల) అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో ఒకసారి, ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఒకసారి జూనియర్ కళాశాల విద్యార్థులతో ఒకసారి పరస్పర అవగాహన చర్చా కార్యక్రమాన్ని నిర్వహించి వారి సుదీర్ఘ అనుభవాసారాన్ని రంగరించి అందరికీ అర్థమయ్యేలా వారి వారి స్థాయిలలో వారి యొక్క ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఉపయోగపడే అద్భుతమైన సలహాలు, సూచనలను అందచేసారు. తరువాత ఆచార్య చందా కాంతయ్య కుటుంబ సభ్యులు విద్యా సంస్థల సిబ్బందికి, విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. తదనంతరం నిర్వహింప బడిన వ్యవస్థాపక జన్మ దినోత్సవ వేడుకల కార్యక్రమం కుమారి అనన్య అతిథులను వేదికపైకి ఆహ్వానించిన తదుపరి అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమవగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏవివి సంఘ అధ్యక్షులు డా. నరసింహారావు మాట్లాడుతూ చందా కాంతయ్య అడుగు జాడలలో నడవాలని విద్యార్థులను కోరారు. విద్యా సంస్థల కార్యదర్శి కరస్పాండెంట్ డా. చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ విద్యా సంస్థను స్థాపించారని సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తున్నామని పేద విద్యార్థుల మనుగడకు ఎప్పుడూ ముందుంటామన్నారు. ఏవివి డిగ్రీ పి.జి. కళాశాల ప్రిన్సిపాల్ వి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఏవివి విద్యా సంస్థలో చదవడం విద్యార్థుల అదృష్టమని చక్కని జ్ఞానాన్ని అలవరచుకొని ఎందరో విద్యార్థులు తరిస్తున్నారన్నారు ఏవివి ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాపరంగా మానసికంగా వైజ్ఞానికంగా విద్యార్థులు ఎదగాలని అందుకు ఈ నీడ ఎప్పుడూ తోడుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏవివి పూర్వ విద్యార్థి, పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి డి. చక్రపాణిని భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఎస్. సంజీవ సభకు పరిచయం చేసిన తర్వాత వారు మాట్లాడుతూ ఏవివి పూర్వ విద్యార్థిగా బాల్యంలో ఇక్కడ నేర్చుకున్న జ్ఞానంతో అంచెలంచెలుగా ఎదిగి ఇంటర్మీడియేట్ బోర్డు కమీషనర్‌గా ఉన్నత పదవులను పొందిన అదృష్టం ఈ ఏవివి ప్రసాదించిందని మీరు కూడా ఈ నీడలో కాలానుగుణమైన ఉన్నత విద్యలు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. డా. ఎస్. అనిత వందన సమర్పణ తో కార్యక్రమాలు పూర్తయినవి. కార్యక్రమంలో ఏవివి సంఘ యాజ మాన్య శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, సభ్యులు శ్రీ చకిలం మదన్ మోహన్ రావు, ప్రొఫెసర్ ఎస్.ఎస్. వి.ఎన్.శర్మ, జి. మురళీ మోహన్, ఆచార్య చందా కుటుంబ సభ్యులు, ఏవివి ఉన్నత పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ వాసుదేవులు, పురప్రముఖులు, పాత్రికే యులు విద్యా సంస్థల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## వైద్య అవసరాల గురించి నివేదిక అందించాలి

## మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించిన కలెక్టర్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 28:

డిసెంబర్ 6న జిల్లాకు రానున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిసెంబర్ 6న జిల్లాలో జరిగే వైద్యారోగ్య శాఖ మంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 6న ఉదయం 10-30 గంటల వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఖమ్మం జిల్లాకు చేరుకొని జిల్లా ఆసుపత్రి , మాతా శిశు సంరక్షణ కేంద్రం సందర్శిస్తారని అన్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు, ఆసుపత్రిలో సైన్ బోర్డుల ఏర్పాటు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యరోగ్య శాఖ పని తీరుపై సుదీర్ఘ సమీక్ష ఉంటుందని, ఈ సమావేశానికి వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యశాఖ పరిధిలో జిల్లాకు ఉన్న అవసరాల గురించి ప్రతిపాదనలు రేపటి వరకు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ పని తీరు, మన దగ్గర ఉన్న వైద్య ఆరోగ్య వ్యవస్థ, రోగులకు అందుతున్న సేవలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజెన్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవలు, అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వివరించాలని అన్నారు. వైద్యాధికారులు, వివిధ విభాగాల సిబ్బందితో మంత్రి ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ తెలిపారు. సమీక్ష తర్వాత భోజన విరామం అనంతరం మంత్రి వైద్య కళాశాల నిర్మాణ స్థలం వద్దకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు




## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.

## అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాట.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ తో కలసి కలెక్టర్జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారుడు అంతడపుల నాగరాజు బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్కృతి, గ్రామదేవతల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్కసారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అంతకు ముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, పలువురు కళాకారులు, కళాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 2009 నవంబర్ 29 ఉద్యమ చరిత్రలో లిఖించిన రోజు...... బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్



భద్రాచలం నీలగిరి వార్త :

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో రోజు 2009 నవంబర్ 29 చరిత్ర లిఖించిన రోజని, ఆనాడు తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఉద్యమానికి ఊపిరి ఊదిన నాయకుడని, అనేక పదవులను సైతం త్యాగం చేసి తెలంగాణలో ఉద్యమాన్ని తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని ఢిల్లీకి చాటి చెప్పి ఢిల్లీ ప్రభుత్వ పెద్దలు తలవంచి తెలంగాణ ఇచ్చే పరిస్థితిని తీసుకువచ్చిన గొప్ప ఉద్యమ నేత కేసిఆర్ అని బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ అన్నారు .అట్టి రోజుని స్మరించుకుంటూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే దీక్షాదివాస్ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద జరుగుతుందని ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు కేసిఆర్ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని ఆకోజు ఒక ప్రకటనలో కోరారు.

# నేడు పోటు ప్రసాద్ సంతాప సభ11 గంటలకు అంతిమ యాత్ర

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 28:



అమరుడు సిపిఐ నేత, కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా ఉద్యమ సారథి పోటు ప్రసాద్ సంతాప సభ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు ప్రసాద్ మృతదేహన్ని పార్టీ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచుతారని సురేష్ తెలిపారు. సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సహ సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు పాల్గొంటారన్నారు. 11 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి అంతిమ యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. సిపిఐ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్, ఐటీ హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా అంతిమ యాత్ర మమత ఆసుపత్రికి చేరుకుంటుందని సురేష్ తెలిపారు. ప్రసాద్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు వైద్య పరీక్షల నిమిత్తం మమత ఆసుపత్రికి బహూకరించారన్నారు. కమ్యూనిస్టు శ్రేణులు, ప్రసాద్ అభిమానులు పాల్గొని ప్రసాద్ కు కడసారి నివాళులర్పించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# పట్టుబడిన గంజాయిని దహనం చేసిన పోలీస్ అధికారులు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో పోలీసులు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న సుమారు ఒక కోటి ముప్పై మూడు లక్షల రూపాయల విలువైన ఐదు వందల ముప్పై ఐదు కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి పర్యవేక్షణలో హనుమకొండ జిల్లా, కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్ పరిశ్రమలోని బాయిలర్ లో పట్టుబడిన గంజాయిని దహనం చేశారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట ఎస్. ఐ రాజు తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన




భద్రాచలం నీలగిరి వార్త :

కేజీబీవీలలో పని చేసే ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందికి కనీస టైం స్కేలు మంజూరు చేయాలని టీ ఎస్ యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కేజీబీవీలో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే కేజీబీవీలలో పనిచేసే వారికి కనీస టైం స్కేల్ ఇవ్వకపోవడం చాలా విచారకరమని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించాలని, చైల్డ్ కేర్ లీవ్స్ వసతి కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మండల అధ్యక్షులు రమేష్ చంద్, మహిళా ఉపాధ్యక్షురాలు ఎస్. ఆశాలత, స్పెషల్ ఆఫీసర్ లీల,మండల కార్యదర్శి పూర్ణ, పాఠశాల కళాశాల స్టాఫ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఆడేపు సాగర్ అకాల మరణం.

**నివాళులర్పించిన పలు జర్నలిస్టు యూనియన్ నాయకులు.**

**సాగర్ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించి అండగా నిలవాలి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరం కాశిబుగ్గకు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ ఆడేపు సాగర్ గురువారం అకాల మరణం చెందారు. కొద్దిరోజులుగా సాగర్ అనారోగ్య సమస్యతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు శరీరం సహకరించకపోవడంతో మృతి చెందాడు. సాగర్ కు భార్య, ఒక కుమార్తె కలదు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన తోటి జర్నలిస్టులు సాగర్ కు నివాళులర్పించారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయం నుండి కాశీబుగ్గ వరకు బైక్ ర్యాలీగా వెళ్లి సాగర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరువు జర్నలిస్టులు మాట్లాడుతూ సాగర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందించి న్యాయం చేయాలని అన్నారు. సాగర్ కు నివాళులర్పించిన వారిలో జర్నలిస్టు యూనియన్ నాయకులు లెనిన్, గాడిపెల్లి మధు, కొరుకోప్పుల నరేందర్, తోకల అనిల్ వరంగల్ తూర్పు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఉన్నారు.

# భద్రాద్రిలో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేయండి

**మంత్రి తుమ్మలకు ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు వినతి**



భద్రాచలం నీలగిరి వార్త:

భద్రాచలంలో సమీకృత మార్కెట్ సముదాయం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు గురువారం మంత్రి తుమ్మలను కలిసి వినతిపత్రం అందజేశారు. భద్రాచలంలో సక్రమమైన సమీకృత మార్కెట్ లేకపోవటం వలన రైతులకు సరిపోని నిల్వ సౌకర్యాలు, అసమర్థమైన మార్కెటింగ్ విధానాలు మరియు పరిమిత రవాణా ఎంపికలు వంటి ముఖ్యమైన సవాళ్లను సృష్టించింది. ఈ సమస్యల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .పంటను నిల్వ చేయడానికి సరైన మౌలిక సదుపాయాలు, సమర్థవంతమైన ధరలు యంత్రాంగాలతో కూడిన సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేయడం రైతులకు అపారమైన ప్రయోజనాలను అందిస్తుంది. దళారీ వ్యవస్థను నియంత్రిస్తుంది, భద్రాచలంలో సమీకృత మార్కెట్ ఏర్పాటుకు చొరవ చూపి, అవసరమైన నిధులను మంజూరు చేయడంలో మంత్రి తుమ్మల జోక్యం చేసుకుని సంబంధిత అధికారులను ఆదేశించాలని వినతి పత్రంలో ఎం ఎల్ ఏ తెల్లం కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ళ పల్లి రమేష్ గౌడ్, బుడగం శ్రీను, తోటకూర రవిశంకర్ పాల్గొన్నారు.

# సెయింట్ పాల్ లూదరన్ పాఠశాల 33వ వార్షిక ఆటల పోటీలు







భద్రాచలం నీలగిరి న్యూస్ :

స్థానిక సెయింట్ పాల్స్ లూథరన్ పాఠశాల ఆవరణలో 33వ వార్షిక ఆటల - పోటీల కార్యక్రమంను ఘనంగా గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు డాక్టర్ రాధా మంజరి, కరస్పాండెంట్ డా.అబ్రహాంలు భారత్ స్కౌట్స్ %డ% గైడ్స్ మరియు విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్న 5 విభాగాల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి 33వ వార్షిక ఆటల - పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటలు-పోటీలు అనేవి విద్యా విధానంలో తప్పనిసరిగా భాగమని, వారిని శారీరకంగా, మానసికంగా దృఢపరచడమే కాకుండా వారిలో టీం స్పిరిట్ ను అభివృద్ధి చేసుకోవడానికి దోహదం చేస్తాయని, విద్యార్థులు అన్ని పోటీలలో పాల్గొని వారి శక్తి మేరకు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, అనంతరం విద్యార్థుల తల్లి తండ్రులకు మ్యూజికల్ చైర్' ఆటను నిర్వహించి అందులో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# విజయవంతంగా వరంగల్ హిస్టారికల్ రన్ రైడ్

**- కేఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్ ఆర్గనైజర్ కొత్తపల్లి నాగరాజు**

**- కార్యక్రమ విజయవంతానికి సహకరించిన పోలీసులకు, స్పాన్సర్లకు ధన్యవాదాలు**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరంలో నవంబర్24వ తేది ఆదివారం జరిగిన వరంగల్ హిస్టారికల్ రన్నింగ్ రైడ్ కార్యక్రమ విజయానికి వరంగల్ పోలీసు బృందం ముఖ్య పాత్ర పోషించిందని కేఎన్ఆర్ సైక్లింగ్ ఈవెంట్ ఆర్గనైజర్ కొత్తపల్లి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వరంగల్ హిస్టారికల్ రన్ అండ్ రైడ్ ఈవెంట్‌కు మా టైటిల్ స్పాన్సర్స్ జెన్పాక్ట్, అభయ హాస్పిటల్, కో-స్పాన్సర్స్ ఓర్వన్, కూరపాటి హాస్పిటల్, అంజలి కిడ్నీ కేర్ హాస్పిటల్, సపోర్టింగ్ స్పాన్సర్స్ వేద హాస్పటల్, ఏజీ పెడల్స్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యువతకు వరంగల్ కట్టడాల గొప్పదనాన్ని పరిచయం చేయడం, అమ్మాయిల్లో సైక్లింగ్‌ను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలన్నారు. “ఆడపిల్లల్ని రక్షించండి- చదివించండి- ఆడనివ్వండి” అనే నినాదంతో ఈ రైడ్ చేపట్టామని తెలిపారు. కాకతీయ మెడికల్ కాలేజ్ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వరంగల్ అధ్యక్షులు సహకారంతో యువతలో యాంటీడ్రగ్స్, క్యాన్సర్ అవగాహనకు ఈ రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ఘన విజయానికి సహకరించిన పోలీస్ బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, మీడియా మరియు రన్నర్స్ అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**రంగసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను తనిఖీ చేసిన కలెక్టర్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని, లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
పాఠశాలల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల కు నాణ్యమైన భోజనాన్నీ అందించాలని అన్నారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు పరిశుభ్రతను పాటించాలన్నారు. పిల్లల చదువుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చదువుతోనే అభివృద్ధి, సమాజంలో గౌరవమని అన్నారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సామాన్య శాస్త్రం పాఠాలను కలెక్టర్ పిల్లలకు ప్రశ్నలు వేస్తూ సమాధానాలు రాబట్టి ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టం

**జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు.**



జనగామ నీలగిరి వార్త.

జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలోని %చీవీ=% గార్డెన్స్ లో నిర్వహించిన అభినందన సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో ఆధునిక సాంకేతికతతో అన్ని రకాల మౌలిక వసతులతో విద్యార్థులకు, నిరుద్యోగులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా జిల్లా గ్రంథాలయాన్ని త్వరలోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాల ద్వారా సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని తెలిపారు. నూతన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన మారుజోడు రాంబాబు గారికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, గ్రంథాలయాల అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.
డిసెంబర్ 7వ తేదీకి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల పై ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ లు గగ్గోలు పెడుతూ గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా ఒకే ఏడాదిలో 20వేల 700పంట రుణాలను మాఫీ చేసిందని, అలాగే ఒకే ఏడాదిలో 50వేల ఉద్యోగ నియామకాలను చెప్పటిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. మేమే నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ ఉద్యోగాలు ఇవ్వకుండా గాడిదలు కాసిందా అని ఏద్దేవా చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ విద్యా వ్యవస్థను నాశనం చేశారాని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధ్వంసం జరిగిందని ఆరోపించారు. నియంత పాలనతో అధికారాన్ని, ధరణిని అడ్డం పెట్టుకొని వేల కోట్ల ఆస్తులను కూడబెట్టుకున్నారని అన్నారు. అవినీతి గురించి మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు లేదని స్పష్టం చేశారు. నీతి, నిజాయితీ అనే పదం బిఆర్ఎస్ డిక్షనరీలోనే లేదని అన్నారు. కేటీఆర్ కు రెండు భయాలు ఉన్నాయని, మొదటిది హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీని ఎక్కడ హస్తగతం చేసుకుంటాడో అని, రెండవది అవినీతి, అక్రమాలు బయటపడి ఎక్కడ జైలుకు పోతాననో భయంతో ఉన్నాడని తెలిపారు. కేటీఆర్ తప్పు చేసాడు కాబట్టే పదే పదే జైలుకు పోవడానికి సిద్ధం అని అంటున్నాడని, కేటీఆర్ జైలుకు పోవడంలో ఎలాంటి అనుమానం అవసరం లేదని తెలిపారు. బిఆర్ఎస్, బీజేపీ చేసే విష ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు ధీటుగా తిప్పి కొట్టాలని, సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ఆడేపు సాగర్ అకాల మరణం



**నివాళులర్పించిన పలు జర్నలిస్టు యూనియన్ నాయకులు.**

**సాగర్ కుటుంబానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించి అండగా నిలవాలి.**

స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.

వరంగల్ నగరం కాశిబుగ్గకు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ ఆడేపు సాగర్ గురువారం అకాల మరణం చెందారు. కొద్దిరోజులుగా సాగర్ అనారోగ్య సమస్యతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు శరీరం సహకరించకపోవడంతో మృతి చెందాడు. సాగర్ కు భార్య, ఒక కుమార్తె కలదు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన తోటి జర్నలిస్టులు సాగర్‌కు నివాళులర్పించారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయం నుండి కాశీబుగ్గ వరకు బైక్ ర్యాలీగా వెళ్లి సాగర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరువు జర్నలిస్టులు మాట్లాడుతూ సాగర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందించి న్యాయం చేయాలని అన్నారు. సాగర్ కు నివాళులర్పించిన వారిలో జర్నలిస్టు యూనియన్ నాయకులు లెనిన్, గాడిపెల్లి మధు, కొరుకోప్పుల నరేందర్, తోకల అనిల్ వరంగల్ తూర్పు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఉన్నారు.

# విశ్వ జగత్తు లో ప్రాణకోటిని ప్రేమించమని చెప్పేదే భగద్గీత.

**పరమాత్మకు ఎవరు ఇష్టం చెప్పేదే గీతా సారం, ధర్మాచార్య రంగనాథ స్వామి పిలుపు.**



నర్సంపేట నీలగిరి వార్త.

గురువారం స్థానిక ఉప్పరపల్లి గ్రామం శివాలయం లో కార్తీక మాసం పురస్కరించుకొని 3 వ రోజు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు తిరుమల తిరుపతి దేవస్థానములు చేపట్టిన ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భగవద్గీత విశిష్టత మానవ మనుగడ పై భక్తులనుద్దేశించి ఉపన్యాసకులు ధర్మాచార్య తిరుమల తిరుపతి దేవస్థానం బాధ్యులు దాస్యం రంగనాథ స్వామి ప్రవచనం చెప్పారు జీవుడు సుఖర్మ చెయ్యాలని కోరికలతొ జీవుడు ఉన్న క్రమం సరికాదని కోరికలు త్యజించాలని, ధర్మార్థ కామ మోక్షములు తెలుసుకొని ఉ%శీ%డాలని, ప్రాణకోటిని ప్రేమించమని చెప్పేదే భగద్గీత అభ్యున్నతికి దొదపడేదే గీత అని చెప్పి ముగించారు, ఆనంతరం గ్రామస్థులచే ఆంజనేయ భక్త మండలి భజన పారాయణం చేశారు కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ ఉడుగుల. వేణు సభ్యులు మహిళలు చిన్నారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణకు గుడ్ న్యూస్ కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణకు రైల్వేశాఖ తీపి కబురు చెప్పింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం నెరవేర్చింది. కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం అక్కడ ఉన్న ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# నేటి దీక్షా దివస్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయప్రదం చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుడుముల పిలుపు**

నీలగిరి వార్త.

బారసా రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకునేడు ములుగు జిల్లాకేంద్రంలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్త,నాటి ఉద్యమకారులు, సీనియర్ నాయకులు జయప్రదం చేయాలనీ బిఆర్ఎస్ మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ లు గురువారం ఓ ప్రకటన లో పిలుపునిచ్చారు.నేటి శుక్రవారం ఉదయం 10 గంటలకు ములుగుజిల్లా కేంద్రంలో ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగు “దీక్ష దివాస్” కార్యక్రమానికి మంగపేట మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉద్యమకారులు, కార్యకర్తలు మహిళ నాయకురాలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# దీక్ష దివాస్ కార్యక్రమానికి ఛలో భూపాలపల్లి

**టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్.**

నీలగిరి వార్త.

భూపాలపల్లి పట్టణంలో నిర్వహించే దీక్ష దివాస్ కార్యక్రమానికి రేగొండ మండల టిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ కోరారు. జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపుమేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో చేపడుతున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి మండల మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ చైర్మన్లు రైతు సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ2009 నవంబర్ 28 టిఆర్ఎస్ నేత కెసిఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష రోజు న కెసిఆర్ సచ్చుడు తెలంగాణ తెచ్చుడో నినాదమే నవంబర్ 28 ❘❘ చరిత్రను మలుపు తిప్పిన దీక్ష❘❘ దీక్ష దివాస్ పేరట ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అనంతరం కార్యక్రమంలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలోనే భూపాల్ పెల్లిలో కనివిని ఎరుగని రీతిలో దీక్ష దివాస్ కార్యక్రమానికి లోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు రైతులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్షులు రాజేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని భూపాలపల్లి మాజీ శాసన సభ సభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి, పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, రేగొండ ఉద్యమ కారులు, పార్టీ సీనియర్ నాయకులు,జిల్లా
నాయకులు, ముఖ్య నాయకులు అన్ని గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ నాయకులు, పాల్గొని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని రాజేందర్ పేర్కొన్నారు.